నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం 23, జనవరి 2024





## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక



7 లో..

## వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### అర్హులైన లబ్ధిదారులందరికీ

# సంక్షేమ పథకాలు అందిస్తాం



2 లో..



ఖమ్మం, (సూర్య బ్యూరో) సంక్షేమ పథకాల లబ్ధి, అర్హులైన లబ్ధిదారులందరికి అందిస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సోమవారం రఘునాథపాలెం మండలం ఈర్లపూడి గ్రామ పశు వైద్యశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ రఘునాథపాలెం మండలానికి చెందిన కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథక లబ్ధిదారులకు చెక్కులను మంత్రి పంపిణీ చేశారు.

## కొత్తగూడెం కేంద్రంలో టూరిజం హెటల్

# నా స్వప్నం

- నా హయాంలోనే మంజూరు లభించింది
- రూ.3.50కోట్లతో పనులు పునప్రారంభం
- త్వరలో ప్రజలకు అందుబాటులోకి టూరిజం హెటల్



2 లో..

కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం కేంద్రంలో టూరిజం హెటల్ నిర్మించాలన్నది తన స్వప్నమని, తన ఆలోచనలోనుంచి పురుడు పోసికున్న టూరిజం హెటల్ త్వరలో ప్రారంభించి జిల్లా ప్రజలకు అంకితం చేస్తానని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు.

## మత్స్య సొసైటీ సమావేశం

# రసాభసా....!

- చేపల వేట విషయం లో కుదరని ఏకాభిప్రాయం
- రెండు వర్గాలు గా విడిపోయిన సొసైటీ సభ్యులు
- అర్థాంతరంగా ముగించిన సొసైటీ సమావేశం



2 లో..

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మత్స్యపారిశ్రామిక సహకార పారిశ్రామిక సహకార సంఘం సమావేశం రసాభసా గా మారింది.అరుపులు, కేకల మధ్య సమావేశం ప్రారంభించారు. సమావేశంలో ఏకాభిప్రాయం కుదరకపోవటంతో సమావేశం ను అర్థాంతరంగా ముగించారు.

## బిజెపి జిల్లా నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి

7 లో..

## దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో

# అంగరంగ వైభవంగా అయోధ్య శ్రీరాముని సేవ



2 లో..

## సింగరేణి మాజీ కార్మికులను

# గోసపెట్టొద్దు

- మాజీ అధికారులతో సమానంగా సౌకర్యాలు కల్పించాలి
- కార్మికులకు సొంతింటి పథకం అమలు చేయండి
- కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని
- సింగరేణి రిటైర్డ్ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో హెచ్ ఎదుట ధర్నా

7 లో..



# మత్స్య సోసైటీ సమావేశం రసాభసా...!



వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని చెరువుమాదారం మత్స్య సోసైటీ పరిధిలోని చెరువు లో చేపల వేట సాగించేందుకు సోమవారం ప్రత్యేక సర్వ సభ్య సమావేశం సోసైటీ అధ్యక్షుడు భాసిం అధ్యక్షతన జరిగింది.
రాజారాంపేట, చెరువుమాధారం, రాయగూడెం, మంగాపురంతండా లకు చెందిన సోసైటీ సభ్యులు పెద్ద ఎత్తున సమావేశం కు తరలివచ్చారు.కాగా గతంలో చెరువులో చేపల వేట కోసం సభ్యుడు తేజావత్ బాలు కు సొసైటీ తీర్మానం చేశారు.కానీ అనివార్య కారణాల వలన చేపల వేటను సాగించలేకపోయారు. ఆయనకు సంఘం ఇచ్చిన గడువు ముగిసింది.మరో మారు అవకాశం ఇవ్వాలని సమావేశంలో బాలు కోరారు.కానీ సభ్యులు అంగీకరించలేదు.మళ్లీ అవకాశం ఇవ్వాలంటే ప్రతి సభ్యుడుకు రూ. 2వేలు, ఐదు కిలోల శాఖలను ఇచ్చే విధంగా అంగీకరిస్తే సొసైటీ అంగీకరిస్తుందని పేర్కొన్నారు.కానీ అందుకు బాలు ఒప్పుకోలేదు.దీంతో ఇరువర్గాల మధ్య వివాదం జరిగింది.దీంతో రెండు వర్గాలుగా విడిపోయి సమావేశంలో అరుపులు కేకలతో ఇద్దరి సభ్యుల ఘర్షణతో సమావేశం ఒక్కసారిగా వేడెక్కింది. బాగా రాయి గూడెం కు చెందిన బ్రహ్మాం అనే సభ్యుడు ప్రతి సభ్యుడుకు రూ.3వేలు,5 కిలోల చేపలను అందిస్తానని తనకు అవకాశం ఇవ్వాలని కోరారు.ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య రచ్చ జరిగింది.ఎక్కువ మంది అంగీకరించారు.ఈ క్రమంలో వివాదం తార స్థాయికి చేరుతు ఉండడంతో సమావేశం అర్ధాంతరంగా వాయిదా వేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ధరావత్ రాధాకృష్ణమూర్తి, సభ్యులు ఎడవల్లి వెంకన్న, జి వెంకటరమణ, నాగేశ్వరరావు,మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన లబ్ధిదారులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకం క్రింద 57 మంది లబ్ధిదారులకు రూ. 1,00,116 ల చొప్పున రూ. 57,06,612 లను అందజేసినట్లు అన్నారు. ఇందులో ఈర్లపూడి గ్రామానికి చెందిన 24, చిమ్మపూడి గ్రామానికి 5, పాపటపల్లి గ్రామానికి 5, ఎం. చింతగుర్తి గ్రామానికి 9, కోయచిలక గ్రామానికి 5, రఘునాథపాలెం గ్రామానికి 3, వి. వెంకటాయపాలెం గ్రామానికి 3, వేపకుంట్ల గ్రామానికి 2, మంచుకొండ గ్రామానికి చెందిన ఒక లబ్ధిదారులు వున్నారు. వీరిలో ఎస్సి లు 7 గురు, ఎస్టీలు 31 మంది, బిసి/మైనారిటీలు 19 మంది ఉన్నట్లు మంత్రి తెలిపారు. గ్రామాల్లో మిగులు అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారిణి విజయకుమారి, రఘునాథపాలెం ఎంపిపి గౌరి, ఎంపిడివో రామకృష్ణ, తహసీల్దార్ ఎల్. విల్సన్, ఈర్లపూడి సర్పంచ్ దేవుసింగ్, ఎంపిటిసి జానకిరామ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి పారవస్యంతో పులకరించిన పెనుబల్లి

**అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారంలో వీక్షించిన భక్తులు.**
**పెనుబల్లి రామాలయంలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** రామ జన్మ భూమి అయోధ్య నగరంలో రామ మందిర నిర్మాణం, బాల రాముడి విగ్రహా ప్రాణ ప్రతిష్ట జరిగి శాతబ్దాల భారతీయుల కల నెరవేరిన సమయాన భరత ఖండం తొపాటు పెనుబల్లి మండల హిందూ సమాజం పులకరించింది.. ఉప్పొంగి పోయింది.. పునీతమయింది. పెనుబల్లి మండలంలోని రామాలయాలు భక్తులతో కిటకిటలాడింది. మండలంలోని ప్రతి గ్రామంలో భక్తుల రామ కీర్తనలు, భజనలతో శ్రీరామనమస్మరణతో ఉప్పొంగిపోయింది. పెనుబల్లి గ్రామంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో అయోధ్య బాల రాముని ప్రతిష్ట మహోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించేందుకు ఆలయ కమిటీ భారీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసారు. ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించిన భక్తులు రామ నామస్మరణతో ఆధ్యాత్మిక చింతనతో పరవశించిపోయారు. వియ్యం బంజర అభయాంజనేయ స్వామి ఆలయంలో, గంగాదేవి పాడు రామాలయంలో శ్రీరామ భజనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఇంటిలో అయోధ్య రామ పతాకాన్ని ఎగరవేసి శ్రీరామ భక్తిని చాటుకున్నారు. వియం బంజర్, పెనుబల్లి గ్రామ శ్రీ రామ భక్తులు జైశ్రీరామ్ నినాదాలతో భారీ బైక్ ర్యాలీ చేపట్టి అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించి పునీతులయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులుపాల్గొన్నారు.

## కోయచలక ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు మాతృమూర్తిని పరామర్శించిన మంత్రి తుమ్మల

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 22 రఘునాథపాలెం మండలం కోయచలక గ్రామ ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు తల్లి నాగరత్నం ( 80 ) అనారోగ్యంతో బాధపడుతున్న తరుణంలో రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరావు విచ్చేసి పరామర్శించారు వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు తదుపరి పరిశీలిస్తానని హామీ ఇచ్చినారు ఈ కార్యక్రమంలో ఏఎంసీ మార్కెట్ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్, జగన్, ఎంపీపీ గౌరీ, గుత్త వెంకటేశ్వర్లు, రేగులచలక మాజీ సర్పంచ్ సర్పంచ్ ఎండపల్లి సత్యం గారు కోయచలక, రేగులచలక కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా భారీ కటౌట్ ఏర్పాటు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్)** హిందువుల ఆరాధ్య దైవం అయినటువంటి అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఖమ్మం నగరంలోని బిల్డర్స్ అసోసియేషన్ నాయకులు శ్రీ రాటకొండ ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీ శ్రీరాముని కటౌట్ ను ఏర్పాటు చేయటం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ హిందువుల ఆరాధ్య దైవం అయినటువంటి శ్రీరాముని గుడిని అయోధ్య నగరంలో ఏర్పాటు చేయటం బాల రామునికి ప్రాణప్రతిష్ట కార్యక్రమంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొనడం చాలా సంతోషకరమని, హిందువుల యొక్క చిరకాల స్వప్నం నెరవేరిందని అన్నారు.బిల్డర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు రాటకొండ డెవలపర్స్ అధినేత శ్రీ రాటకొండ ప్రవీణ్ మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మాణం సందర్భంగా భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా గ్రామ గ్రామాన ఒక పండుగ వాతావరణం నెలకొన్న ఉందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదగా ఈ మహాకార్యం నిర్వహించటం చాలా సంతోషంగా ఉందని, అయోధ్యలో రామాలయం నిర్మించాలన్న సుమారు 500 సంవత్సరాల కల నేడు నెరవేరిందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు దుద్దుకూరు కార్తీక్, వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి డీకొండ శ్యామ్, అర్బన్ టౌన్ ఉపాధ్యక్షులు గజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



వైరాసూర్యమేజర్ న్యూస్: వైరా నియోజకవర్గ కేంద్రంలో అస్సాం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ యాత్ర ను బిజెపి కార్యకర్తలు అడ్డుకోవటాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా వైరా పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ చేస్తున్న భారత్ జోడో న్యాయ యాత్ర చూసి బిజెపి నాయకులు ఓర్వలేక యాత్రను అడ్డుకోవడం సిగ్గుచేటని విమర్శించారు బిజెపి ప్రభుత్వం మతాలను రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తుందని విమర్శించారు రాహుల్ గాంధీ దేవాలయాలను దర్శించుకోవడాన్ని ఓర్వలేకనే బిజెపి కార్యకర్తలు దాడులకు ప్రయత్నించిందని విమర్శించారు అస్సాం ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నర్సిరెడ్డి దాసరి డానియల్ మున్సిపల్ చైర్మన్ జయపాల్, పమ్మి అశోక్, మిట్టపల్లి నాగి, ధార్నా రాజశేఖర్,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# దేశభక్త యువజన సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా అయోధ్య శ్రీరాముని సేవ

**మధిర :సూర్య (మేజర్ న్యూస్)**



భవ్యమైన దివ్యమైన అయోధ్యలో శ్రీ రామ మందిరం లో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతున్న సందర్భంగా మధిర లడక బజారులోని దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రత్యేకంగా పుష్పాలతో అలంకరించిన శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవమూర్తులను ఆసీనులు చేశారు.ఈ కార్యక్రమంలో విశేష సంఖ్యలో మహిళలు, శ్రీరామ భక్తులు పాల్గొని శ్రీరాముని సంకీర్తన , రామ నామ స్మరణచేశారు. ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేసి అయోధ్య బాల రాముని సాక్షాత్కారాన్ని కనుల పండుగగా వీక్షింప చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పురప్రముఖులు భక్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు





# అసంపూర్తి అభివృద్ధి పనుల సమగ్ర నివేదిక సమర్పించాలి

## – సమీక్షా సమావేశంలో మంత్రి తుమ్మల

ఖమ్మం, (సూర్య బ్యూరో )

రఘునాథపాలెం మండలంలో అసంపూర్తి అభివృద్ధి పనుల సమగ్ర నివేదిక సమర్పించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం రఘునాథపాలెం మండల తహసీల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో రఘునాథపాలెం మండలంలోని అభివృద్ధి పనులపై మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ శాఖలచే మండలంలోని మంజూరు అభివృద్ధి పనులు అసంపూర్తిగా ఉన్న వాటి వివరాలు, కారణాలతో సహా నివేదిక సమర్పించాలన్నారు. మండలంలో ఆర్వోఎఫార్ క్రింద పట్టాలు ఇచ్చిన వారికి వారి భూముల్లో పంట ఉండి, నీటి కోసం పంట నష్టం కలగకుండా, బోర్ల డీపెనింగ్ కి అనుమతికి చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో ప్రజలకు కావాల్సిన రోడ్లు, డొంకలకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఏది ప్రజలకు అవసరం, న్యాయమో ఆ పనులు చేపట్టాలన్నారు. మండలంలో ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. పాఠశాల, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు అసంపూర్తిగా ఉన్న వివరాలు సమర్పించాలన్నారు. శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ విద్యా సంస్థలు, అంగన్వాడీ భవనాలు, ఇతర భవనాలను అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, ముందస్తుగా మరమ్మతులు, నూతనంగా నిర్మాణం కు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ప్రజాపాలన సందర్భంగా గ్రామాల సందర్శనలో ఆరు గ్యారంటీలు కాకుండా ఇతర అత్యవసర సమస్యలు దృష్టికి వస్తే, వాటిపై నివేదిక సమర్పించాలన్నారు. మండల స్థాయి అధికారుల పరిధిలో సమస్యలు పరిష్కారం లేక ఉన్నతాధికారులు, ప్రభుత్వ పరిధిలో పరిష్కారం ఉంటే, అట్టి వాటిని తన దృష్టికి తేవాలన్నారు. మండలంలో ప్రభుత్వ భూమి, అసైన్మెంట్ భూమి, సాగు భూమి, అటవీ భూముల పూర్తి నివేదిక సమర్పించాలన్నారు. ప్రభుత్వ భూములు పేదలకు పట్టాలు ఇచ్చిన చోట, విచారణ చేపట్టి, ప్రభుత్వం ఇచ్చిన పేద లబ్ధిదారులే ఉన్నారా, లేక అమ్ముకోవడం, అన్యాక్రాంతం జరగడం జరిగిందా తనిఖీ చేసి, అట్టివి దృష్టికి వస్తే, అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ భూములు చెందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మండలంలో సహకార శాఖకు సంబంధించి ఉన్న 3 సొసైటీల విషయంలో అవకతవకలపై ఫిర్యాదు ఉంటే, విచారణ చేసి చర్యలు చేపట్టాలన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల విషయమై పూర్తి వివరాలు సమర్పించాలన్నారు. శాఖల మధ్య సమన్వయం ఉండాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని, మండల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామప్రసాద్, రఘునాథపాలెం ఎంపిపి గౌరీ, ఎంపిడివో రామకృష్ణ, తహసీల్దార్ విల్సన్, సిడిపిఓ కవిత, ఎంఇఓ శ్రీనివాస్, ఎంపిఓ శ్రీనివాస రెడ్డి, ఏడిఏ శ్రీనివాస్, పీఆర్ డిఇ కెవికె. శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ రాధిక, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అర్జీదారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలి

## –స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్

ఖమ్మం,(సూర్య బ్యూరో)

అర్జీదారుల సమ్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్ జిల్లా అధికారులకు సూచించారు. సోమవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరం "గ్రీవెన్స్ డే"లో అర్జీదారుల నుండి దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు తగు చర్యలకై ఎండార్స్ చేశారు. మద్దెల సంఘవి తన ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన నాటి నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని వారికి మెరుగైన వైద్య చికిత్సలు అందించి ఆదుకోగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం జిల్లా సంక్షేమ అధికారి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి పర్యవేక్షకులకు సూచించారు. వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన తడికమల్ల స్వర్ణలత తన భర్త ఆరోగ్య శ్రీలో నెట్వర్క్ మిత్రగా పనిచేస్తూ మార్చి,2021లో అనారోగ్యంతో మరణించారని, తనకు ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని వారి పోషణ, చదువులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుచున్నదని తన భర్తకు సంబంధించిన ఉద్యోగం ఆరోగ్యశ్రీలో తనకు అవకాశం కల్పించగలరని సమర్పించిన దరఖాసును తగు చర్య నిమిత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి సూచించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామంకు చెందిన ఎస్.కె.జాన్‌సాహెబ్ తాను వికలాంగుడనని 75 శాతం అంగవైకల్యంకు సంబంధించి సదరం సర్టిఫికేట్ పొంది యున్నానని ఆసరా పింఛను మంజూరు చేయగలరని సమర్పించిన దరఖాస్తును, ఖమ్మం నగరం తుమ్మల గడ్డకు చెందిన ఎస్.కె.యాకూబ్‌పాషా తనకు ఎడమ చేతి అంగవైకల్యం 72 శాతం కల్గి ఉన్నానని గతంలో సదరం క్యాంపులో 1 సంవత్సరం వరకు మాత్రమే డిజబులిటీ సర్టిఫికేట్ ఇవ్వడం జరిగినదని, దాని గడువు తీరపోయినందున తన పరిస్థితి పరీక్షించి తనకు శాశ్వత అంగవైకల్యంకు సదరన్ క్యాంపులో సర్టిఫికేట్ ఇప్పించగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమత్తం జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించారు. నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురంకు చెందిన దండా మురళి, బేబి ప్రసూనలు రాజేశ్వరపురం రెవెన్యూ సర్వేనెం.465లో తమ పొలంలో మిరప పంట సాగు చేసి జీవనం సాగించటం జరుగుతుందని, అదే సర్వేనెం.లో 2022న అరుణాచల శివ రైస్ మిల్లు మరియు ఫుడ్ ఇండస్ట్రీస్ నిర్మాణము చేయడం వల్లన పొల్యూషన్‌తో మిల్లు నుండి వెలువడే డస్ట్, బూడిద, నీరు వలన పంటపొలముపై పడి పంట తీవ్ర నష్టం జరుగుతుందని ఇట్టి విషయమై వారికి తెలియజేయగా, ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తమకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారుకు సూచించారు. ఖమ్మం రూరల్ మండలం పెద్దతండాకు చెందిన డి.రాజా తనకు గుర్రాలపాడు గ్రామ రెవెన్యూ పరిధి సర్వేనెం. 9/ఆ/3లో–0.10 కుంట భూమి కలదని తన అనుమతి లేకుండా జెవిడి డెవలపర్ వారు అక్రమ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని తెలసి నేను వారిని అడగడంతో తనపై ఖమ్మం రూరల్ పి.ఎస్‌లో కేసు నమోదు చేసినారని, అట్టి భూమికి సంబంధించి తన వద్ద ప్రభుత్వం వారు జారీచేసిన పాసుపుస్తకము, ఇతర దృవపత్రములు కలవని వాటిని పరిశీలించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్య నిమిత్తం తహశీల్దారుకు సూచించారు.





### "గ్రీవెన్స్ డే" లో జిల్లాపరిషత్

సి.ఇ.ఓ. వి.వి.అప్పారావు, బి.సి.వెల్ఫేర్ అధికారి జ్యోతి, డి.సి.ఓ.విజయ కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.మాలతి, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, డి.పి.ఓ. హరికిషన్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై దాడికి నిరసనగా కాంగ్రెస్ శ్రేణుల కొవ్వొత్తులతో నిరసనర్యాలీ



ఖమ్మం ,సూర్య బ్యూరో..

ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై దాడి నిరసనగా జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీల అద్యక్షులు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మహ్మద్ జావేద్ల ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ నిర్వహించారు.ఈ సంధర్భంగా మాజి రాజ్యసభ సభ్యులు వి హనమంతరావు, మాజి ఎమ్మెల్సి పోట్ల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహ్మద్ జావేద్ లు మాట్లాడుతూ,ఏఐసీసీ అగ్రనేత మన నాయకులు రాహుల్ గాంధీ భారత్ జొడో న్యాయ యాత్ర చేస్తున్న సందర్భంగా ప్రజల నుంచి వస్తున్న అనూహ్య స్పందన తో బెంబేలెత్తిపోయిన బీజేపీ గుండాలు అస్సాం లోని సోనిత్ పూర్ జిల్లాలో దాడికి పాల్పడ్డారని విమర్శించారు. బీజేపీ కార్యకర్తలు గుండాలు చేసిన దాడిని సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తూ రాహుల్ గాంధీ పైన జరిగిన దాడి ప్రజాస్వామ్యంపైన జరిగిన దాడి వర్ణించారు, ఈ దాడిని ఖండిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమంలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రం లోని ధర్నా చౌక్ నుండి అంబేద్కర్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు మాజి రాజ్యసభ సభ్యులు వి. హనుమంతరావు,పువ్వాళ్ల దుర్గాప్రసాద్,మహ్మద్ జావేద్, నాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్లు,శ్రేణులతో కలిసి రాలీ నిర్వహించటం జరిగినది.ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా టి ఎన్ టి యు సి సేవాదళ్,కిసాన్,మైనారిటీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తా సీతారాములు,గౌస్, శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, రాష్ట్ర ఓ బి సి సెల్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, పిసిసి సభ్యులు వడ్డే నారాయణరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు గజ్జెల్లి వెంకన్న,కొంటెముక్కల నాగేశ్వరరావు ఖమ్మం కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ జోహారా ముక్తార్,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, దుద్దుకూరు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్,మిక్కిలినేని మంజుల, పాకాలపాటి విజయనిర్మల, గజ్జల లక్ష్మి, పల్లెబోయిన భారతిచంద్రం,మహమూద్,జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్దినేనిరమేశ్ ,కూల్ హెూమ్ ప్రసాద్, రషీద్, మిక్కిలినేని నరేంద్ర రబ్బానీ, నగర మైనారిటీ, ఎస్టి, ఓ బి సి సెల్ అధ్యక్షులు అబ్బాస్ భాయ్, డి. శంకర్ , బాణాల లక్ష్మణ్,కాళంగి కనకరాజు, వాసిం, చింతల ఉపేందర్, కిలారి అనిల్, రెహ్మాన్,దోడ్డా ప్రవీణ్ చౌదరి, నజీర్, గుర్రం రాకేష్ మందపల్లి నాగమణి,కొత్తపల్లి పుష్ప,చ్ సుజాత, స్వరూప, నీలవేణి, గడ్డం సైదేశ్వర్రావు, వెంకటయ్య, రియాజ్, ముజాహిద్దిన్, రాముర్తి నాయక్, ఏలూరి రవికుమార్, ధనలక్ష్మి, రజీ, సంపటం నరసింహారావు, బీరెడ్డీ రమేశ్, దోకుపర్తి కిరణ్, సోమేశ్ గుప్తా తదితర నాయకులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ద్వారా గొడుగు అందుచేత

వైరాసూర్యమేజర్ న్యూస్::




అయోధ్యలో శ్రీ బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా రోజువారి జీవనోపాధి నిమిత్తం ఎండలో తోపుడు బండి మీద వైరాలోని కొత్త బస్టాండ్ వద్ద పండ్లు అమ్ముకుంటున్న వీధి వ్యాపారికి లయన్స్ క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ వారు ప్రత్యేకంగా తయారు చేయించిన గొడుగు ను క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు చేతుల మీదుగా తేళ్లూరి ప్రసాదు కు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బూరి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, కాటేపల్లి రామకృష్ణ, చెరుకూరి శ్రీనివాసరావు, కొణతం రాజారావు, పైడిపల్లి శ్రీనివాసరావు, తాడికొండ రాము కాటేపల్లి కిరణ్ పాల్గొనేవారు.

# ప్రజాస్వామ్య దేశంలో పత్రికలదే కీలకపాత్ర

**-ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత పత్రికలపై ఉంది....**
**-భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు....**





భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్ )– ప్రజాస్వామ్య దేశంలో పత్రికలదే కీలకపాత్ర అని, ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత పత్రికలపై ఉందని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. గ్రామాల్లో పేరుకుపోయిన ప్రజాసమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించడానికి నేటి సూర్య దినపత్రిక చేస్తున్న కృషి అమోఘమని ఆయన అన్నారు. సూర్యనేటి దినపత్రిక 2024వ సంవత్సరానికి సంబంధించిన క్యాలెండర్‌ను స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలోఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్య దేశంలో పత్రికల పాత్ర ముఖ్యమని ప్రజా శ్రేయస్సుకోసం పని చేయాలని , పత్రికలు లేక పోతే సమాజమే మసక బారుతుందని, అందుకే పత్రికలను పోర్త్ ఎస్టేట్ గా పిలుస్తారని తెలిపారు. నాలుగో స్తంభంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పత్రికల పై ఉందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వానికి ప్రజా సమస్యలను చేరవేయడంలో పత్రికల పాత్ర మరువలేనిదని అన్నారు. నిత్యం ప్రజా సమస్యలనుబయటకు తీస్తూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండుతెలుగు రాష్ట్రాలలో ప్రజల మన్నలను పొందుతున్న నేటి సూర్య దినపత్రిక చేస్తున్న కృషిఎనలేనిదని ఆయన కొనియాడారు.

– నేటి సూర్య దినపత్రిక ఆవిష్కరించిన భద్రాచలం ఏఎస్పీ పరి తోష్ పంకజ్

ప్రతిదినము వార్తలు సేకరించి ప్రజలకు అందించడంలో నేటి సూర్య దినపత్రిక ప్రజా ఆదరణ పొందిన ప్రముఖ దినపత్రిక అని భద్రాచలం అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ అన్నారు. 2024వ సంవత్సరానికి సంబంధించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన స్థానిక కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ, పత్రికలు ప్రజా శ్రేయస్సు కోస%శీ% పనిచేచి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. దేశంలో పత్రికలు లేకపోతే సమాచారం ప్రజలకు తెలియదన్నారు... ప్రజాస్వామ్యంలో మూల స్తంభాలుగా పిలవబడేది పత్రికలే అని, అటు,ప్రభుత్వానికి ఇటు ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వ%శీ% దృష్టికి తీసుకెళ్లి అక్కడి నుండి ప్రజలకు చేరవేయడంలో పత్రికలు పోషిస్తున్న పాత్ర ఎంతో అమోఘమైనదన్నారు. పాత్రికేయులు ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని, వార్తలు సేకరించుటలో నేటి సూర్య తెలుగు దినపత్రిక ముందు వరుసలో ఉండడం ఎంతో శుభపరిణామం అని అన్నారు.. అంకితభావంతో పనిచేస్తున్న నేటి సూర్య దినపత్రిక భవిష్యత్తులో ఉన్నత మైన శిఖరాలకు చేరుకోవాలని ప్రజల హృదయాల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలన్నారు. రానున్న రోజుల్లో మరింత మంచి పేరుతో ముందుకు సాగాలని ఆయన సూచించారు .ఈ ఆవిష్కరణలో నేటి సూర్యదిన పత్రిక భద్రాచలం నియోజకవర్గం ఇన్చార్జి సత్యం కాట, ఆర్ ,వెంకట్, టి ఎన్, చారి, మోహన్, నవాబు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు..

**-శ్రీరామ నామస్మరణతో మారుమోగిన ఆలయం..**
**-మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు..**





అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ సీతా సమేత రామలక్ష్మణ ఆంజనేయస్వామి( శ్రీ కోదండ రామాలయం) ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్యలోని రామ మందిరంలో బాల రాముని ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో ఉదయం సుప్రభాత సేవ, మామిడి తోరణ అలంకరణ, ప్రత్యేక పూజలు, హనుమాన్ చాలీసా, భక్తి గీతాలాపన, శ్రీ రామస్మరణం తో మారు మోగింది. అనంతరం ఆలయ ప్రాంగణంలో పెరుచర్ల వంశీ కృష్ణరాజు– సుస్మిత దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు సంయుక్తంగా 1,50,000 రూ వ్యయంతో నూతనంగా నిర్మించిన షెడ్డును ప్రారంభించారు. అనంతరం అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా ఆలయ ధ్వజస్తంభం ముందు ఒగ్గు సత్యనారాయణ రెడ్డి– యశోద దంపతులచే విరాళా గావించబడిన స్వామి వారి పాదాలను ప్రతిష్ట చేశారు. భక్తులకు అయోధ్య రామ మందిర ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ఆలయ కమిటీ వీక్షింపచేశారు. దాతల సహకారంతో ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ వనమా గాంధీ భారతి దంపతులు, సర్పంచ్ బోడ పద్మ,, శ్రీ సత్యసాయి సేవ బృందం అధ్యక్షురాలు జంగాల సువర్ణ లక్ష్మి, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయక ప్రాంగణంలో జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకరిస్తున్న పలువురిని ఆలయ కమిటీ శాలవాతో సత్కరించారు.

## కాంగ్రెస్ గెలుపు కోసం నా జీవితాన్నే త్యాగం చేశాను

**- న్యాయం చేయండి**
**-ఏఐసిసి నేతలను కోరిన దళ్ సింగ్ నాయక్**





ఇల్లందు, సూర్య (మేజర న్యూస్ ) – ఇల్లందు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం తన జీవితాన్నే త్యాగం చేశానని, పార్టీ అధికారంలోనికి వచ్చిన సందర్భంగా తనకు సముచిత స్థానాన్ని కల్పించాలని ఏఐసీసీ నేతలైన దీపాదాస్ మున్షీ, రోహిత్ చౌదరి, తెలంగాణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ లను కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు భూక్య దళ్ సింగ్ నాయక్ కోరారు. అనంతరం ఆయన నూతనంగా ఎమ్మెల్సీగా ఎన్నికైన టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పూలమాలలు, శాలువాల తో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా దళ్ సింగ్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా పార్టీలు మారకుండా కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నా, లేకపోయినా పనిచేస్తున్నానని, అదేవిధంగా పార్టీ ఆదేశాల మేరకు అన్ని కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లి, అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం చేకూర్చానని ఎఐ సిసి నాయకులకు వివరించారు. ఇల్లందు నియోజక వర్గంలో లంబాడ సామాజిక వర్గం ఓటర్లు అధికంగా ఉన్నాయని, అయినా తనకు అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఇల్లందు నియోజకవర్గ టికెట్ ఇవ్వనప్పటికి వొక కమిట్మెంట్ తో కాంగ్రెస్ విజయం కోసం పనిచేసానని తెలిపారు. గత 30 ఏళ్లుగా ఇల్లందు నియోజకవర్గంలో పార్టీ ని కాపాడుకుంటున్నానని, నక్సల్ పార్టీలను, టిడిపి, టిఆర్ఎస్ పార్టీలను ఎదుర్కొని కాంగ్రెస్ క్యాడర్ ను కాపాడు కున్నానని పేర్కొన్నారు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ కోసం అనేక త్యాగాలు చేసిన తనకు న్యాయం చేయాలని దళ్ సింగ్ ఎఐసిసి నేతలను వేడుకొన్నారు. అనంతరం దళ్ సింగ్ ఆవేదనను అర్థం చేసుకున్న కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ పార్టీకోసం పనిచేసిన వారిపై విచారణ జరిపి తప్పకుండా సముచిత స్థానాన్ని కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు దళ్ సింగ్ నాయక్ తెలిపారు.




## సిపిఐ పార్టీ ఏర్పాటు చేసిన నివాసాలకు త్రాగు నీరు, కరెంట్ వసతి కల్పించాలి..

**–తహసీల్దార్ కు మెమోరాండం..**

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) ఇళ్ళు లేని నిరుపేదలకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నివాసాలకు త్రాగునీరు, కరెంటు వసతులను కల్పించాలని సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో స్థానిక తహసిల్దార్ మహమ్మద్ ముజాహిద్ కు నివాసితుల సమస్యలతో కూడిన మెమోరాండాన్ని సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా ముష్టిబ%శీ%డ మౌజాలోని మల్లారం గ్రామానికి కూతవేటులో ఉన్న సిపిఐ పార్టీకి వితరణగా ఇచ్చిన భూమిలో సుమారుగా 120 ఇళ్లను పార్టీ ఏర్పాటు చేసింది. ఈ క్రమంలోనే ఇంటి షెడ్లు నిర్మాణం జరిగి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు త్రాగునీరు, కరెంటు సరఫరా లేక నివాసితులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తాహసిల్దార్ కు సమర్పించిన మెమోరాండంలో పేర్కొన్నారు. ఈ దిశలోనే కరెంటు సరఫరా లేకపోవడంతో చిమ్మ చీకటిలో అంధకారాన్ని అనుభవిస్తున్న నివాసితుల సమస్యలను పరిష్కరించాలని కోరారు. స్పందించిన తహసిల్దార్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు మెమోరాండం అందించిన వారిలో సిపిఐ పార్టీ జిల్లా సభ్యులు తంగేళ్ల ముడి శివకృష్ణ, మండల కార్యదర్శి ఎస్కె దస్తగీర్, సహాయక కార్యదర్శి సుంకుపాక ధర్మ, విద్యార్థి సంఘం నాయకులు బత్తుల సాయి, మహిళా సంఘం నాయకురాలు ఎస్.కె జాన్ బి, వీరలక్ష్మి,నక్కా నాగమణి, గాజుబోయిన కృష్ణవేణి, నివాసితులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రెస్ క్లబ్ ను ప్రారంభించిన యార్లగడ్డ భాస్కరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – నిజాలను నిర్భయంగా పత్రికలలో రాసే క్రమంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా ప్రెస్ క్లబ్ ను సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గడ్డిపాటి సత్యం తో ప్రారంభోత్సవం నిర్వహించిన యార్లగడ్డ భాస్కరరావు ప్రారంభోత్సవం అనంతరం మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ చైర్మన్ గా ఎన్నికైన షేక్ దస్తగీర్ కి అభినందనలు తెలిపారు. ఈ క్రమంలోనే చైర్మన్ తో పాటు క్లబ్ సభ్యులను అభినందించారు. పత్రికా సోదరులందరు కలసి కట్టుగా ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు తంగెళ్లమూడి శివకృష్ణ, క్లబ్ సభ్యులు ముత్యాలరావు (యువతరం),యం ఏ వసీం అక్రం (మెట్రో),బుర్ల కేశవరావు (జనం సాక్షి ), సాయి (న్యాయం ), గుళ్ళా రాంబాబు (తెలంగాణం ), బజ్జురి శ్రీనివాసరావు(సాక్ష్యం ), ఎం డి సాలార్ (విశాలాంధ్ర ),ఎస్ కే . ఖాసీం (జే ఆర్ న్యూస్ ), షణ్ముఖ (మనసాక్షి ), నూనె హనుమంతురావు (4 టీవీ ఛానల్ ),తదితరులు పాల్గొన్నారు

## పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యం..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత ముఖ్యమని ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ప్రియాంక సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో సోమవారం ఎర్రగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అనారోగ్యంతో ఉన్న విద్యార్థులను పరీక్షించి రక్త,నమోనాలు సేకరించి, ఔషధాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఇటీవల సంక్రాంతి సెలవులకు ఇంటికి వెళ్లి వచ్చిన సందర్భంగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని, విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, దగ్గు, జలుబు, జ్వరం, చర్మవ్యాధులు, పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఇస్తార్ రాణి, కృష్ణయ్య, శారా రాణి, కోటేశ్వరరావు, నాగజ్యోతి, వైస్ ప్రిన్సిపల్ సందీప్, ఉపాధ్యాయులు బాలకృష్ణ, మురళీకృష్ణ, పుల్లారావు ఆశాలు నాగేశ్వరి, నాగమణి, కరుణ, బేబీ, అనురాధ, తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయితీ కార్మికుల రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

**-ఐ ఎఫ్.టి.యు. జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి.**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) - వనపర్తి జిల్లా కేంద్రంలో ఈ నెల 28 తేదీన జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రథమ మహాసభలు,ఈ సందర్భంగా జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలను విజయవంతం చేయాలని ఐ.ఎఫ్.టి.యు. జిల్లా అధ్యక్షులు ఆర్.మధుసూదన్ రెడ్డి. కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం పినపాకలో రాష్ట్ర మహాసభ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది మొత్తాన్ని వెంటనే పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 50 ను రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ ,గ్రాటియిటి చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మోటార్ రంగంలో పనిచేస్తున్న కార్మిక వర్గానికి భీమా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రమాదం, అనారోగ్యం వల్ల వందల మంది చనిపోయిన గ్రామపంచాయతీ వర్కర్లకు నేటికీ బీమా అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే సహజ మరణానికి రూ 5 లక్షలు, ప్రమాద మరణానికి రూ 10 లక్షల బీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ వర్కర్స్ గత పది సంవత్సరాలుగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతు సతమతమవుతున్నారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరం 34 రోజులు కార్మికులు సమ్మె చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదు. సమ్మె విచ్చిన్నానికి కుట్రలు చేసిన ఎంతో నిబ్బరంగా ఓర్పుతో కార్మిక వర్గం పోరాడిందన్నారు. అదే స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలన్నారు. 34 రోజులు సమ్మె చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తాం కనీస వేతనాలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు.గ్రామపంచాయతీ కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలన్నారు, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు జి. ముత్తయ్య, లక్ష్మయ్య, వెంకటనారాయణ, హనుమంతరావు, రాజు, బాలరాజు, సతీష్, భాను తదితరులు పాల్గొన్నారు.

## జై శ్రీ రామ్ అంటూ మారు మ్రోగిన దమ్మపేట పట్టణం

**-రామాలయాలలో ప్రత్యేక పూజలు..**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) - శ్రీరామ భూమి జన్మస్థలం అయిన అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా సోమవారం శ్రీ రాముడి భక్తులతో జైశ్రీరామ్ జైశ్రీరామ్ అంటూ దమ్మపేట పట్టణం మారుమ్రోగింది. పట్టణంలో శ్రీరామ భక్తులు భారీ ర్యాలీ నిర్వహించి అయోధ్యలో జరిగే శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ట కు వారి భక్తిని చాటుకున్నారు. ఈ క్రమంలోనే మండలంలో ఉన్న రామాలయాలలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి భక్తులు తీర్థప్రసాదాలను అందించారు. ఈ దిశలోనే పట్టణంలోని కక్కిరాల రత్నాకర్ రావు కాంప్లెక్స్‌లో జరిగిన శ్రీరాముని తీర్థప్రసాదాల పంపిణీ కార్యక్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ యాజమాన్యం, వర్తక సంఘం యువకుల ఆధ్వర్యంలో భక్తులకు భారీగా తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతేకాకుండా స్థానికంగా ఉన్న వినాయక లాడ్జి యాజమాన్యం కక్కిరాల రమేష్ ఆధ్వర్యంలో అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ట సందర్భంగా బాణా సంచాలు కాల్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్సీ స్టోర్ దారా శ్రీనివాసరావు, గాదంశెట్టి రాజు, భవిరిశెట్టి ప్రసాద్, దారా శివాజీ, అత్తులూరి సతీష్, తదితర భక్తులు పాల్గొన్నారు.

## కారు కింద పడి మూడేళ్ల బాలుడు మృతి



టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని బావోజితండాలో కారు కింద పడి మూడేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. టేకులపల్లి ఎస్.ఐ. గన్ రెడ్డి రమణారెడ్డి కథనం ప్రకారం కోయగూడెం గ్రామ పంచాయతీలోని భావోజితండకు చెందిన అజ్మీర విక్రమ్ మాధవి దంపతుల కుమారుడు అజ్మీర సిద్ధార్థ్ (3) తమ ఇంటి ఆవరణంలో ఆడుకుంటుండగా ఇంటి సమీపంలోనే ఉన్న కారు, అదే గ్రామానికి చెందిన అజ్మీర సుమన్ కారు పార్కింగ్ చేసి వెనుకకు తీస్తుండగా అక్కడే ఆడుకుంటుండగా బాలుడు కారు వెనుక భాగంలో పడి అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వివేకావర్ధిని లో రామమందిర మహోత్సవం



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో ని వివేకావర్ధిని పాఠశాలలో అయోధ్యలో రామ మందిరం మహోత్సవ కార్యక్రమం జరుగుతున్న సందర్భంగా హిందూ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ వివేకావర్ధిని పాఠశాల విద్యార్థులు రామ మందిరం మహోత్సవ ఘట్టం ఆవిష్కరించారు. విద్యార్థులు పాఠశాల లో రామ లక్ష్మణ భరత శత్రుజ్ఞ హనుమంతుని వేషధారణ లో అలరించారు.ఈ సందర్భంగా వివేకావర్ధిని పాఠశాల ప్రిన్సిపాల్ అమ్మ మహేష్ మాట్లాడుతూ ఒకరి మనోభావాలను ఒకరు గౌరవించడం మానవత్వమని సమాజ పరిరక్షణ అందరి బాధ్యత అని హిందూ ముస్లింలు గత చరిత్ర మరిచిపోయి ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు కొత్తగూడెం రైల్వే స్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

## మహాసభలను జయప్రదం చేయండి

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- రాష్ట్రంలోని టీచర్లకు పదోన్నతులలో టెట్ నుండి టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని, ఫిబ్రవరి 11 ,12వ తేదీలలో ఖమ్మంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ సోమవారం తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల సులానగర్ లో ప్రధానోపాధ్యాయులు జి.దేవదాస్, గిరిజన ఆశ్రమపాఠశాల కోయగూడెంలో ఇన్చార్జిప్రధానోపాధ్యాయులు బి.బాలరాజు, టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, జెడ్పిహెచ్ఎస్ ముత్యాలంపాడులో ప్రధానోపాధ్యాయులు డి.రామ్ చందర్ సింగ్ లు ఫిబ్రవరి 11,12వ తేదీలలో ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు . మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, ప్రొఫెసర్ జగన్మోహన్ సింగ్,ప్రొఫెసర్ జి.హరగోపాల్,బుర్రా వెంకటేశం,ఏ.శ్రీదేవసేన, బుర్రా రమేష్, ఏ.నరసింహారెడ్డి ప్రొఫెసర్ సి.కాశీం,ప్రొఫెసర్ కోదండరాం, ఎన్.వేణుగోపాల్, చందనా చక్రవర్తి,పి.ప్రసాద్ హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని తీసుకురావాలని, అసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గత పాలకులు ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహించారని,కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే 22 వేల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే వ్యక్తిగత ఖాతాలల జమచేలన్నారు.




## జీతాలు పెంచాలని నోటీస్ ఇచ్చిన డ్రైవర్లు



టేకుల్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - తెలంగాణ ప్రోగ్రెసివ్ ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్( టి పి ఏఎం డబ్ల్యూయు, ఐఎఫ్టియు) టేకులపల్లి బ్రాంచి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం టిప్పర్ అసోసియేషన్ అధ్యక్షులు బానోత్ రామనాయక్ కు జీతాలు పెంచాలని డ్రైవర్లు డిమాండ్ నోటీస్ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం టేకులపల్లి బ్రాంచి అధ్యక్షులు లాకావత్ నరేష్ మాట్లాడారు. గత రెండు సంవత్సరాలుగా జీతాలు పెరగలేదని, కార్మికులు జీతాలు పెర గక ఇబ్బంది పడుతున్నారని అన్నారు. వెంటనే సమావేశము డ్రైవర్లతో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బ్రాంచ్ సహకారదర్శి మదార్,రఘు ,రామకోటి ,రవి ,రాజేష్, గణేష్, సారయ్య ,వీరు ,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో కన్నుల పండుగగా బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్టను వీక్షించిన భక్తులు

**-వాడవాడలా సీతారాముల దేవాలయాల్లో భక్తుల సందడి**

**- భారీగా తరలి వచ్చిన భక్త గానానికి అన్న ప్రసాదాలు ఏర్పాటుచేసిన నిర్వాహకులు**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా ఇల్లందు నియోజకవర్గంలోని అన్నీ సీతారాముల ఆ లయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు జరిపి అయోధ్యలో జరుగుతున్న బలరాముని విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని టీవీలలో వీక్షించారు. మధ్యాహ్నం 12.05 లకు భారత ప్రధాని నరేంద్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రారంభించడంతో వీక్షిస్తున్న భక్తులు పెద్ద ఎత్తున జై శ్రీరామ్... జైశ్రీరామ్ అంటూ పెద్ద ఎత్తున దిక్కులు పిక్క టిల్లెలా నినాదాలు చేశారు. ఇల్లందు పట్టణంలోని శ్రీ బాలాజీ రామ్ మందిర్ లో భక్తులు భజనాలు చేస్తూ ప్రతిష్ట ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించారు. అదేవిధంగా జగదాంబ నెంబర్ సెంటర్లోని శ్రీరామ దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించగా నిర్వాహకులు అయోధ్య నుండి తీసుకువచ్చిన తలంబ్రాలను పంచిపెట్టారు. అదేవిధంగా సత్యనారాయణపురం రామ మందిరంలో భక్తులు ప్రత్యేక పూజలు జరిపి నిర్వాహకులు ఏర్పాటు చేసిన ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించి తీర్థ ప్రసాదాలను తీసుకున్నారు. 19వ వార్డులోని రామాలయంలో నిర్వాహకులు ఏర్పాటుచేసిన రామాలయంలో ఆ ప్రాంత భక్తులు ప్రత్యేక పూజలు జరిపి భజనలు చేశారు. పట్టణంలోని ప్రధాన రోడ్డు, అంబజార్, గోవింద్ సెంటర్, కొత్త బస్టాండ్ , జెకెకాలనీ కరెంట్ ఆఫీస్ సెంటర్లలో రోడ్డుకి ఇరువైపులా కాషాయ వర్ణపు గల జైశ్రీరామ్ పేరుతో ముద్రించిన జెండాలను కట్టారు. అదేవిధంగా వీధుల్లోని ప్రతి ఇంట్లో జండాలను ,తోరణాలను కట్టి బలరాములపై తమకున్న భక్తిని నిరూపించుకున్నారు. విగ్రహ ప్రాణ ప్రతిష్ట అనంతరం బాల రాముని విగ్రహాన్ని ఆయా ప్రాంతాల్లోని ఆలయ నిర్వాహకులు ఊరేగింపు జరిపారు.

## రైతు వేదిక భవనంలో ఇల్లందు ఎమ్మెల్యేకు సన్మానం

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్): మండలపరిధిలోని ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామపంచాయతీ రైతు వేదిక లో ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్యకు టేకులపల్లి ఐసిడిఎస్ సిబ్బంది సోమవారం శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టేకులపల్లి ప్రాజెక్టు లో 104మినీ అంగన్వాడి టీచర్స్ ను మెయిన్ టీచర్స్ గా గవర్నమెంట్ అప్గ్రేడ్ చేయడం జరిగిందన్నారు. టేకులపల్లి మండల్48 ,ఆళ్లపల్లి మండల్19 ,గుండాల మండలం28 ,ఈ సెంటర్స్ ని అప్ గ్రేడ్ చేసినట్లు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ. మంగతార, అరుణ,వైస్ ఎంపీపీ ఉండేటి ప్రసాద్, స్థానిక సర్పంచ్ మాలోత్ సురేందర్ నాయక్, సులానగర్ సర్పంచ్ అజ్మీర బుజ్జి, మాలోత్ రాందాస్, సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



# బిజెపి జిల్లా నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి





కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి నూతన కార్యాలయాన్ని బిజెపి జాతీయ నాయకులు ,మాజీ ఎమ్మెల్సీ ఖమ్మం పార్లమెంట్ ఇన్చార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి జిల్లా కేంద్రం కొత్తగూడెం లో సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం నూతనంగా నియమితులైన జిల్లా అధ్యక్షులు కేవీ రంగాకిరణ్ ను జిల్లా అధ్యక్షుని స్థానంలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో బిజెపి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.జిల్లా అధ్యక్షులకు జిల్లా నాయకులు,కార్యకర్తలు సాకరించి పార్టీ అభివృద్ధి కి కృషి చేయాలని సూచించారు.అనంతరం జరిగిన పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కారణజన్ముడైన నరేంద్ర మోడీ సారథ్యంలో ఐదు దశాబ్దాలుగా కలగా నిలిచిపోయిన అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణాన్ని ఆయన హయాంలో నిర్మించి, బాల రాముని ప్రాణ ప్రతిష్ట నిర్వహించటం గొప్ప కార్యంగా దేశ ప్రజలు భావిస్తున్నారన్నారు. ఈ శుభ ముహూర్తమున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యాలయాన్ని ప్రారంభించడం చాలా సంతోషదాయకమన్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు చేరువయ్యే విధంగా అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేయడంలో ఆయనకు మరెవరు సాటి లేరన్నారు. ప్రపంచంలో భారతదేశాన్ని నెంబర్ వన్ స్థానంలో నిలబడేందుకు గత పది సంవత్సరాలుగా రోజుకి 18 గంటలు పనిచేస్తూ ఒక్కరోజు కూడా సెలవు పెట్టని ప్రధాని ఎవరైనా ఉన్నారంటే అది కేవలం నరేంద్ర మోడీ అని ఆయన పేర్కొన్నారు. 2047 నాటికి భారతదేశ ప్రథమ స్థానంలో నిలుస్తుందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రసాదం స్కీమ్ ద్వారా కిషన్ రెడ్డి రూ 80 కోట్లను భద్రాచలానికి కేటాయించడం జరిగిందని అందులో రూ 40 కోట్లను విడుదల చేసే అభివృద్ధి పనులను ప్రారంభించారని తెలిపారు.కానీ గత కేసిఆర్ ప్రభుత్వం 100 కోట్లు కేటాయించినట్లు మాయ మాటలు చెప్పడం వల్లే తెలంగాణ ప్రజలు ఆయనకు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా కేసీఆర్ బాటలో నడుస్తుందని ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోకపోతే కేసిర్ గతి పడుతుందని హితవు పలికారు.అనంతరం అయోధ్య లో జరుగుతున్న బాల రాముని ప్రతిష్టా మహోత్సవాన్ని ఎల్ఈడి స్క్రీన్ ద్వారా కార్యకర్తలతో కలిసి వీక్షించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కే వి రంగా కిరణ్ మాట్లాడుతూ ఈ శుభ సందర్భంలో జిల్లా పార్టీ కార్యాలయం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం శుభపరిణామమని తెలిపారు. జిల్లాలో పార్టీ శ్రేణులు అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్లపల్లి శ్రీనివాస్ కుమార్,మహబూబాద్ పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాసరెడ్డి,స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కుంజా ధర్మా , చింతలచెరువు శ్రీనివాసరావు అసెంబ్లీ కన్వీనర్లు బలగాని గోపి , గొట్టిపాలు శ్రీనివాసరావు, పుణ్ణం బిక్షపతి, పోలిశెట్టి వెంకటేశ్వర్లు , వంశీ, బైరి నిర్మల, ,కేసుగాని శ్రీనివాస్ గౌడ్, బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, దోమల మహేష్, రాయుడు నాగేశ్వరరావు, పైడిపాటి రవీందర్, గొడుగు శ్రీధర్, పసుమర్తి సతీష్, మరియు మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం కేంద్రంలో టూరిజం హొటల్ నా స్వప్నం



కొత్తగూడెం పట్టణానికి సమీపంలోని లక్ష్మీదేవిపలి మండల పరిధిలో ఇల్లందు క్రాస్ రోడ్డులో అసంపూర్తిగా ఉన్న ప్రభుత్వ టూరిజం హొటలును అధికారులతో కలిసి సోమవారం సందర్శించారు. కట్టడాలను పరిశీలించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ 2014లో తాను ఎమ్మెల్యేగా ఉన్న హయాంలో అప్పటి రాష్ట్ర టూరిజం శాఖా మంత్రి చిరంజీవికి పలుమార్లు లేఖలు రాసి మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. అనంతరం పనులు ప్రారంభమైనప్పటికీ గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంవల్ల పూర్తిస్థాయిలో నిర్మాణాలు జరగలేదన్నారు. పదేళ్లు నేరిపూరిత నిర్లక్ష్యానికి టూరిజం హొటల్ గురైందని అన్నారు. పనులు పూర్తి చేసేందుకు మరో రూ.3.50కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు పూర్తిచేసి ప్రజలకు అంకితం చేష్టమని స్పష్టం చేశారు. కూనంనేని వెంట తహసీల్దార్ కేఆర్కేవి ప్రసాద్, ఎంపిడివో ఎస్ రమేష్, ఎంపివో శ్రీనివాసరావు, కొత్తగూడెం మున్సిపల్ కమిషనర్ రఘు, సీఐ పెద్దన్న కుమార్, ఎస్సై సంతోష్, ఆర్ఐలు రాంబాబు, శంకర్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ, కాంగ్రెస్ నాయకులూ తూము చౌదరి, పూనెం, పూనెం శ్రీనివాస్, నూనావత్ గోవిందు, ధనుంజయ్, మిర్యాల రాము, టూరిజం శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) – ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలను అడిగి తెలుసుకొని పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.ముఖ్యమంత్రి నిర్వహిస్తున్న ప్రజావాణికి భద్రాద్రి జిల్లా నుండి 144 దరఖాస్తులు వచ్చినట్లు కలెక్టర్ చెప్పారు. దరఖాస్తుదారులకు నోటీసు జారీ చేయాలని చెప్పారు. అట్టి నోటీస్ లో ఏడు రోజుల్లోగా జారీ చేసిన నోటీస్ ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి నివేదికలు అందచేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య పనులను పర్యవేక్షిస్తున్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) – పట్టణంలోని ప్రతి కాలువ ప్రతి లైను పరిశుభ్రంగా ఉండేలాగా చూసుకోవాలని పారిశుద్ధ సిబ్బందిని ఆదేశిస్తూ పారిశుద్ధ్య పనులను ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు సోమవారం పర్యవేక్షించారు. పట్టణంలోని ప్రతి కాలువ పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇల్లందు మున్సిపాలిటీ ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ అయిందని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు మరింత బాధ్యత అధికారులకు, కార్మికులకు, పాలక మండలి కి పెరిగిందని ఆయన గుర్తు చేశారు. దేశస్థాయిలో 11 ర్యాంకు రావడానికి పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎనలేనిదని కొనియాడారు. పట్టణ ప్రజలు మరింత తమ వంతు బాధ్యతగా బయట చెత్త వేయొద్దని కోరారు. తడి , పొడి చెత్త ను వేరు చేసి స్వచ్ఛ ఆటో లో మాత్రమే చెత్త వే య్యాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ మేనేజర్ అంకు షావలి , సానిటరీ ఇన్స్పెక్టర్ రాధాకృష్ణ జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ శీను , ఫిట్టర్ ఈశ్వరయ్య జవాన్లు అంజాద్, ప్రకాష్ ,కళ్యాణ్ ,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మాజీ కార్మికులను గోసపెట్టొద్దు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – సుధీర్ఘకాలంపాటు సింగరేణి సంస్థకు సేవలందించిన మాజీ కార్మికులను యాజమాన్యం గోసపెట్టొద్దని, వారి సేవలకు గుర్తింపుగా సంస్థ ద్వారా సేవలు అందించాలని కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు కోరారు. మాజీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి రిటైర్డ్ ర్మికుల సంఘం ఆధ్వర్యంలో సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట సోమవారం నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సంస్థ ద్వారా అందుతున్న సేవల్లో మాజీ అధికారులకు, మాజీ కార్మికులకు మధ్య వ్యత్యాసం ఉంటోందని, ఇలాంటి వివక్షత సరైందికాదన్నారు. కార్పోరేట్ వైద్యశాలల ద్వారా వైద్యం అందించే సిపిఆర్ఎంఎస్ పథకంలో మాజీ అధికారుల కుటుంబాలకు రూ.25లక్షల పరిమితి విధించి మాజీ కార్మికులకుల కుటుంబాలకు కేవలం రూ. 8లక్షల పరిమితి విధించడమేంటని ప్రశ్నించారు. అధికారులను, కార్మికులను సమానంగా పరిగణించే భాధ్యత సంస్థపై ఉందన్నారు. సంస్థ ఆస్పత్రుల్లో వైద్యం పొందే మాజీల నుంచి 40శాతం ఫీజులు వసూలు చేసే విధానానికి స్వస్తి చెప్పి పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. కనీస అవసరాలు తీరని పెన్షన్ విధానం సింగరేణి సంస్థలో అమలు చేస్తున్నారని, రూ.200 నుంచి రూ.2వేల లోపు పెన్షన్ తీసుకొను కార్మికులు పెద్ద సంఖ్యలో ఉన్నారని, మూడేళ్ళకోసారి ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని, కనీస పెన్షన్ రూ.10వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. రూ.20లక్షల గ్రాట్యూటీని 2016 నుంచి అమల్లోకి తెచ్చి సంబందిత ఎరియర్స్ మాజీ కార్మికుల ఖాతాల్లో జమచేయాలని డిమాండ్ చేశారు. మాజీ కార్మికులకు సొంతింటి సౌకర్యం కల్పించాలని, క్వార్టర్లలో నివసించే మాజీ కార్మికులను ఖాళీ చేయించే విధానానికి స్వస్తి చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ కార్మికుల సమస్యలను సింగరేణి ఉన్నతాధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతానని తెలిపారు. అనంతరం సంఘం నాయకులతో కలిసి సింగరేణి అధికారులకు డిమాండ్ల వినతిపత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, అడిషనల్ ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య ముఖ్య సలహాదారులు దమ్మలపాటి శేషయ్య., కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, సంఘం నాయకులు మాతంగి లింగయ్య, అన్నెం లక్ష్మి నారాయణ, ఆళవందార్ వేణు మాధవ్, కె.బీరయ్య, ఎస్.నర్సింగ్ రావ్, వివిధ బ్రాంచిల నాయకులు ఎన్.రాజయ్య, వెంకటేశ్వర్లు, గజెల్లి వెంకటయ్య, జి.రాజీ రెడ్డి, ఎం.సమ్మి రెడ్డి, బందెల నర్సయ్య, వి. మల్లికార్జున్ రావు, కిష్టాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోరం ను మర్యాద పూర్వకంగా కలసిన 21పిట్ అఖిలపక్షం

– నిర్వాసితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే కోరం కనకయ్య.



ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్) – ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ను టేకులపల్లి లో ఆయన నివాసం వద్ద సోమవారం ఇల్లందు 21పిట్ అఖిల పక్షం నేతలు పూర్వ ఖమ్మం జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు, సీపీఎం నేత అబ్దుల్ నబి,విజయలక్ష్మి నగర్ ఎం పీ టీ సి సభ్యులు పూనెం సురేందర్, సీపీఐ నాయకులు మంచాల వెంకటేశ్వర్లు,వడ్ల శ్రీనివాస్,కాంగ్రెస్ నేతలు ఎట్టి హరికృష్ణ, దనసరి రాజు, బీఆర్ఎస్ నాయకులు రెంటాల సదానందం, టీ డీ పీ నేత క్లింట్ రోచ్, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు లాలు,గూళ్ల సదయ్య, సింగారపు శ్రీనివాస్ లు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు.అనంతరం ఇల్లందు జేకే 5 ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు విస్తరణలో నిర్వాసితులు గా మారే ప్రజలను సింగరేణి యాజమాన్యం సర్వేల పేరుతో భయబ్రాంతులకు గురి చేస్తున్నదని,అధికారుల సమన్వయ లోపం వల్ల నిర్వాసితులకు అన్యాయం జరుగు తుందని వారిని ఆదుకుని న్యాయం చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్యను అఖిలపక్ష నాయకులు అభ్యర్థించారు. అఖిలపక్ష నేతల అభ్యర్థనలకు స్పందించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య, సింగరేణి,రెవెన్యూ అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేస్తానని నిర్వాసితులకు న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామనిఆయన హామీ ఇచ్చారు.

# రసా బస గా మారిన దమ్మపేట గ్రామ సభ

**-ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్... ఉప సర్పంచ్ డుమ్మా - నెల 25 తేదికి వాయిదా..**





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – గ్రామ పంచాయతీ పరిధిలో 2020,21 సంవత్సరము నుండి పంచాయతీ నిధులు దుర్వినియోగం పై ఆరోపణలు ఎదుర్కొంటున్న గ్రామపంచాయతీ సర్పంచ్ ఉప సర్పంచ్, లెక్కల వ్యవహారంపై ఇటీవల సంబంధిత క్షేత్రస్థాయి అధికారులు సర్పంచ్ ఉప సర్పంచ్ పై చెక్ పవర్ రద్దు వేటువేసిన సంగతి తెలిసిందే. కాగా గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంపై ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్ ఉప సర్పంచ్ లు సోమవారం గ్రామ సభకు డుమ్మా కొట్టడంతో సిపిఐ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు యార్లగడ్డ భాస్కరరావు గ్రామపంచాయతీ అధికారులను నిలదీశారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ సభకు రాకుండా లెక్కలు ఎలా తెలుస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ పాలకమండలి గ్రామ సభలో పాల్గొనకుండా గ్రామసభను జరిపించడం హాస్యాస్పదమని దుయ్యబట్టారు. గ్రామ సభలో పాల్గొన్న పంచాయితీ ప్రజలందరూ యార్లగడ్డకు మద్దతు పలకడంతో గ్రామసభ రసబసగా మారింది. సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ సభకు వస్తేనే కానీ గ్రామసభను జరగనివ్వమని లెక్కల దుర్వినియోగంపై పూర్తి వివరాలు ప్రజలకు తెలియాలని లేనిపక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం వేస్తామని స్థానిక గ్రామపంచాయతీ ప్రజలు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లగా గ్రామ సభలో అరాకొర పాల్గొన్న పాలకవర్గం సూచన మేరకు ఈనెల 25వ తేదీ వరకు వాయిదా వేస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి ప్రకటించారు. ఈ క్రమంలోనే మరలా జరుగు గ్రామ సభకు ఆరోపణలు ఎదుర్కొంటున్న సర్పంచ్, ఉప సర్పంచ్ తప్పకుండా గ్రామ సభలో పాల్గొనాలని లేనిపక్షంలో పంచాయతీరాజ్ చట్టం ద్వారా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దిశలో జరగబోయే గ్రామ సభకు పంచాయతీ పాలకవర్గం పూర్తిస్థాయిలో పాల్గొంటేనే నిధుల దుర్వినియోగంపై స్పష్టత వస్తుందని గ్రామపంచాయతీ ఐదో వార్డు సభ్యులు పగడాల రాంబాబు తెలిపారు. 25వ తేదీ న జరగబోయే గ్రామ సభకు అధిక సంఖ్యలో గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొనాలని తెలిపారు.

## అయోధ్య బాల రాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు





ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)– శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర అయోధ్య బాల రాముని ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం ఆళ్ల పల్లి మండల వ్యాప్తంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తిరునగరి లక్ష్మాచార్యులు నవీన్ శర్మ అన్వేష్ శర్మ ఆధ్వర్యంలో గణపతి పూజ శాంతి హెూమం నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణ కార్యక్రమం అంగరంగ వైభవంగా, నిర్వహించారు. అయోధ్య బాల రాముని ప్రతిష్ట మహోత్సవమును ప్రజలందరూ తిలకించే విధంగా ఆలయ కమిటీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం సుమారు 2000 మంది భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరికోడు గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక వ్యాపారస్తులు స్వచ్ఛందంగా సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చారు. సాయంత్రం ఆరు గంటలకు తమ తమ గృహాలముందు ఐదు దీపాలు వెలిగించి భక్తి శ్రద్ధలు చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌరిశెట్టి నాగభూషణరావు, గౌరిశెట్టి శ్రీనివాసరావు, అబ్బు నాగేశ్వరావు, అనుమోల వెంకటేశ్వరరావు, బూరుగడ్డ రాములు, నేరెడ్ల వెంకన్న, సంక ప్రభాకర్, సిరినోముల వజ్రేశ్వరావు, గౌరిశెట్టి శేఖర్, నరెడ్ల ప్రవీణ్ కుమార్,హెడ్ కానిస్టేబుల్ కృష్ణ మూర్తి, సత్యమోజు సతీష్, సిరినోముల శ్రీనివాసరావు, బిక్షం, నవీన్, శివ, శోభన్, మాతృ శక్తి సంయోజికా విజయ్, లలిత, బుద్ధి వెంకటేశ్వర్లు, కేప సాంబయ్య, తులం ముత్తిలింగం,శ్రీను, నాగరాజు, కృష్ణార్జున, నరసింహారావు, హరి, దీకొండ గణేష్, నరెడ్ల రాంబాబు, వినీత్, మద్దెల వెంకటేశ్వర్లు , కసనబోయిన నరేష్, బజరంగ్దళ్ జిల్లా సప్తహిక్ ప్రముక్. గుండె బోయిన రామకృష్ణ, మందాకిని, సుధారాణి, లలిత, శ్రీలత, చంద్రకళ, మంగ, ప్రశాంత్,గుంతోజు అఖిల్,సురేష్ వినోద్, సంపత్, సతీష్, సాయి సాయి,తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురం శ్రీ రామ మందిరంలో ప్రత్యేక పూజలు



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– భక్తి శ్రద్ధలతో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర అయోధ్య బల రాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం అశ్వాపురం మండలం ఆనందపురం గ్రామం రామాలయంలో భజనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా అశ్వాపురం ఎంపీపీ ముత్తినేని సుజాత, కమటం నరేష్ పాల్గొని శ్రీ రాములవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు.

## దేవాలయాల్లో ప్రత్యేక పూజలు

**-పాల్గొన్న దోస పాటి పిచ్చేశ్వర రావు**



అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– అయోధ్య రామ మందిరంలో బల రాముని మహోత్సవం సందర్భంగా అశ్వాపురం మండలంలోని దేవాలయాల్లో శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోస పాటి పిచ్చేశ్వర రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ క్రమంలో మిట్టగూడెం శ్రీ రామ్ నగర్ తండా కాలనీ ఆలయం,మండల కేంద్రంలో శ్రీ కోదండ రామాలయంలో, కాలవ బజార్ గల సాయి బాబా గుడిలో శ్రీ ఆంజనేయ స్వామి వారి విగ్రహం ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గొని పూజలు నిర్వహించ్చారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి రమేష్, కొర్లకుంట రాంబాబు, మల్లాది శ్రీనివాసరావు, జీ ఎస్ రావు, కేవీ రావు, తదితరులు పాల్గొన్నారు.

## పూలే,అంబేద్కర్, ఆశయాల అనుగుణంగా పనిచేద్దాం

**– తెలంగాణ బహుజన ఐక్య వేదిక.**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – యువత పూలే,అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని బహుజన ఐక్య వేదిక కన్వీనర్ బరగడి దేవదానం అన్నారు.పాల్వంచ ఐక్య వేదిక కార్యాలయంలో అధ్యక్షుడు శ్రీపాద సత్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్వంచ మండలం నాగారం, రేపల్లెవాడలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నూతన విగ్రహ నిర్మాణ సభ్యులతో జరిగిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ దేశంలో బహుజనులు జరిగిన అన్యాయాలను రూపుమాపుటకు ఎదిరించి,పోరాడిన పూలే అంబేద్కర్ ఆశయాలను గ్రామ,గ్రామాన ముందుకు తీసుకెల్లాలని పిలుపునిచ్చారు. అందులో భాగంగా నాగారం గ్రామంలో అంబేద్కర్ నూతనహో విగ్రహం నిర్మినించుటకు సమావేశం నిర్ణయం తీసుకున్నది.అంబేద్కర్హోసమాజానికి చేసినహోసేవలను ఆదర్శంగా తీసుకొని బహుజనులు రాజ్యాధికారం దిశగా సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీజేయస్ రాష్ట్ర నాయకులు నబీసాహెబ్ ఐక్య వేదిక సభ్యులు, శనగ రామచందర్ రావు,నాగారం యూత్ సభ్యులు రాయల భాస్కర్,సిద్దుల సుధీర్, పోలేబోయిన దుర్గారావు, నారకట్ల దుర్గాప్రసాద్,తోకల ప్రసాద్, బట్ట నాగేంద్ర బాబులు పాల్గొన్నారు.

## అమ్మ ఆశీస్సులు అందరికి కావాలి- డిసిఎంఎస్ కొత్వాల



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) –పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస బంజారా కాలనీలో గల ముత్యాలమ్మ దేవాలయంలో సోమవారం డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పూజలు చేశారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరికి వుండాలని, పాల్వంచ ప్రాంతాలు అభివృద్ధి కావాలని ప్రార్ధించారు.

**–క్యాలెండర్ ఆవిష్కరించిన కొత్వాల**

మండలపరిధిలోని పెద్దమ్మతల్లి దేవాలయానికి చెందిన రెండు ఫంక్షన్ హాల్ లు, జై జగదాంబ ఫంక్షన్ హాల్ లకు చెందిన క్యాలెండర్ లను డిసిఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ జడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, పులి సత్యనారాయణ, గందం నర్సింహారావు, దారా చిరంజీవి, అజ్మీరా రమేష్, ఆలకుంట శోభన్, గంగాధర్ పుల్లయ్య, బ్రహ్మసాని హరీష్, ఉమా మహేశ్వరరావు, యాకుబ్, చెరుకూరి పార్వతి, వజ్జల రాము పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎడవల్లి

పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) – యావత్ భారత దేశం ఎదురుచూస్తున్న ఆయోధ్యలో శ్రీ బాలరాముని విగ్రహ ప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పాల్వంచ పట్టణంలోని జయమ్మ కాలనీలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎడవల్లి కృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎడవల్లి కృష్ణ మాట్లాడుతూ రామ మందిర నిర్మాణాన్ని భారతీయ సంస్కృతి సాధించిన విజయం అని, మన సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వంలోని అత్యుత్తమ విలువలకు ఆ శ్రీరాముడు నిదర్శనమని, సుపరిపాలన అంటే ఇప్పటికీ రామరాజ్యమే గుర్తొస్తుందని అన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ఇస్లావత్ రాజు,దాసరి నాగేశ్వర రావు జవహర్, కాలనీ వాసులు మరియు భక్తులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర ప్రథమ సభను విజయవంతం చేయండి

**– షేక్ యాకూబ్ షావలి.**



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – వనపర్తి జిల్లా కేంద్రంలో ఈనెల 28వ తేదీన జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర ప్రథమ మహాసభల సందర్భంగా జరిగే కార్మిక ప్రదర్శన, బహిరంగ సభలను విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి సోమవారం కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందులోని సుభాష్ నగర్ గ్రామపంచాయతీ ఆవరణలో రాష్ట్ర ప్రచార మహాసభ పోస్టర్లను ఆవిష్కరించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది మొత్తాన్ని పర్మనెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 50 ను రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ , గ్రాట్యుటీ చట్టాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మిక వర్గానికి భీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రమాదం, అనారోగ్యం వల్ల వందల మంది చనిపోయిన గ్రామపంచాయతీ వర్కర్లకు నేటికీ బీమా అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. వెంటనే సహజ మరణానికి ఐదు లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. గ్రామపంచాయతీ వర్కర్స్ గత పది సంవత్సరాలుగా అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతు సతమతమవుతున్నారని తెలిపారు.కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.గత సంవత్సరం 34 రోజులు కార్మికులు సమ్మె చేసినప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వం స్పందించలేదని, సమ్మె విచ్చిన్నానికి కుట్రలు చేసిన ఎంతో నిబ్బరంగా ఓర్పుతో కార్మిక వర్గం పోరాడిందన్నారు. అదే స్పూర్తితో భవిష్యత్ పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలన్నారు. 34 రోజులు సమ్మె చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేస్తాం, కనీస వేతనాలు అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ లో హామీ ఇచ్చారని,ఇచ్చిన మాటను హామీని నిలబెట్టుకోవాలని కోరారు.గ్రామపంచాయతీ కార్మికులను అక్రమ తొలగింపులు ఆపాలన్నారు, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే చెల్లించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా నాయకులు పాయం వెంకన్న గోపి, శ్రీకాంత్,పెద్దులు, చిట్టిబాబు, ముత్తమ్మ,శ్రీదేవి, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో పలు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోరం కనకయ్య.



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్) – పట్టణంలో జరిగిన పలు కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పాల్గొన్నారు. ఇల్లందు మైనార్టీ గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఆహ్వానం మేరకు అడ్మిషన్లకై ప్రచార రథాన్ని ఎమ్మెల్యే కోరంకనకయ్య ప్రారంభించారు. అనంతరం నియోజకవర్గం మైనారిటీ మత పెద్దలు మైనార్టీ సోదరులు కనకయ్య నుఘనంగా సన్మానించారు. సన్మాన అనంతరం మైనార్టీ మత పెద్దలు నియోజకవర్గం లో మైనార్టీ సోదరుల సమస్యలు వివరించారు. సమస్యలన్నిటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటానని మత పెద్దలకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం పట్టణంలోని 19 వార్డులో అత్యంత ఘనంగా రాందేవ్‌బాబా గుడిలో నిర్వహించిన బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని వ్యాపారులు ప్రముఖులు బాల రాముడు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా జరుపుకోవడం చాలా సంతోషకరమని అభినందనీయమని ఆయన అన్నారు. బాల రాముడు విగ్రహ ప్రతిష్ట సందర్భంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోదండ రామున్ని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీరాష్ట్ర నాయకులు ఎస్.కె, జానీ, గౌస్, పట్టణ నాయకులు మాజీ కౌన్సిలర్ మడుగు సాంబమూర్తి,ఎంపీటీసీ మండల రాము , ఎంపీటీసీ సురేందర్, ప్రముఖ వ్యాపారి జుగల్ కిషోర్, మనోహర్ తివారి తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్‌లకు రూ.4500ల జీవన భృతి ఇవ్వాలి



అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఉపాధి కోల్పోయిన ఆటో, క్యాబ్ డ్రైవర్లకు నెలకు రూ.4500 జీవన భృతి ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ కార్మికులను ఉద్దేశించి అర్జున్ మాట్లాడుతూ రవాణా రంగంలో లారీ డ్రైవర్ ,ఆటో డ్రైవర్స్ తదితర రంగాల కార్మికులు పనిచేస్తున్నప్పటికీ వీరికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి సామాజిక భద్రత పథకాలు ప్రవేశ పెట్టడం లేదని అన్నారు. వీరిని ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాల మీద ఉన్నప్పటికీ చట్టాల పేరుతో అధిక జరిమానాలు వసూలు చేస్తుందన్నారు. రవాణా రంగంలోని చిన్న యజమానులు ఓనర్ కం డ్రైవర్లకు ఉన్నవారు జీవించే పరిస్థితి లేకుండా కేంద్ర ప్రభుత్వం చేస్తుందని, వెంటనే ఈ చట్టాలలో ప్రమాదకరంగా ఉన్న సెక్షన్స్ 106(1)(2) రద్దు చేయాలని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ,ఆటో క్యాబ్ డ్రైవర్లకు మూడు నెలలపాటు ఈఎంఐ పై మారిటోరియం ప్రకటించాలని ,కేరళ తరహా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే ఆన్‌లైన్ యాప్ తీసుకురావాలని, రాష్ట్రంలో ఆటో, క్యాబ్ డ్రైవర్‌లకు రూ.4500ల జీవన భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముక్తేశ్వరావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే కోరం

టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్ ): అయోధ్య రామ మందిరంలో బాల రాముడి విగ్రహం ప్రతిష్ట పర్వదినాన కోదండ రామాలయం లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య టేకులపల్లి సీఐ ఇంద్రసేన రెడ్డి మొక్కలు నాటారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని టేకులపల్లి సీఐ ఇంద్రసేన రెడ్డి ప్రారంభించారు.భూక్య సర్దార్ నాయక్ వారి నాన్న అయినా భూక్యఇందులాల్ నాయక్ జ్ఞాపకార్థంగా ఐదు మొక్కలను గుడి ప్రాంగణంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట పర్వదినాన మొక్కల నాడడం ఎంతో సంతోషకరంగా ఉందని భూక్య సర్దార్ నాయక్ తెలిపారు .ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎఫ్ఆర్ఓ, గోలియా తండా సర్పంచ్ నిరోషా మంగలాల్ నాయక్, టేకులపల్లి సర్పంచ్ బోడ సరిత, బోడ పుణ్య నాయక్, చిక్కా వెంకటేశ్వర్లు, టేకులపల్లి మాజీ సర్పంచ్ రెడ్డి నాయక్, నోములు భానుచందర్, వెంకటాచారి,మూడు సంజయ్, జాలరి అప్పారావు, రామాలయం పీఠం అయ్యప్ప మాల ధార సభ్యులు పాల్గొన్నారు.



# మొక్కలు నాటిన గ్రీన్ భద్రాద్రి సభ్యులు



భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్) – అయోధ్యలో రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామచంద్ర వారికి వృక్షార్చనలో భాగంగా గ్రీన్ భద్రాద్రి, భద్రాచలం వారు, పిఓ ప్రతీక్ జైన్ స్ఫూర్తితో విప్ప మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పాకాల దుర్గాప్రసాద్ , లయన్ డాక్టర్ గొల్ల భూపతిరావు మాట్లాడారు , భారతదేశం శతాబ్దాల నాటి నుండి ఎదురుచూస్తున్న అయోధ్యలో రాములవారి ప్రాణప్రతిష్ట సందర్భంగా గ్రీన్ భద్రాద్రి సభ్యులు సీతారామచంద్ర స్వామి వారికి వృక్షార్చనలో భాగంగా నేడు భద్రాచలంలో విప్ప మొక్కలు నాటడం జరిగిందని , విప్ప పువ్వును రాములవారికి ఎంతో ఇష్టమైన ప్రసాదంగా భక్తులు భావిస్తారని, అదే కాక ఆదివాసీలు ఈ విప్ప చెట్టును తమ దేవతగా కొలుస్తారని, విప్ప చెట్లు నాటడం ద్వారా రాములవారికి సేవ చేసిన వారిమి అవుతామని భద్రాచలం ఐటీడీఏ పీ.వో. ప్రతీక్ జైన్ గారు కూడా ఈ విప్ప మొక్కల గురించి విస్తృతంగా ప్రచారం చేయడం శుభసూచికమని కొనియాడారు..ఈ సందర్భంగా గ్రీన్ భద్రాద్రి గౌరవ అధ్యక్షులు జి.ఎస్ .శంకర్రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క మనిషి భోజనం ఎలా చేస్తామో, నీరు ఎలా తాగుతామో, ధైనందిన జీవితంలో మనం క్రమం తప్పకుండా ఏవిధంగా పనులు చేసుకుంటామో అదేవిధంగా మొక్కలు నాటడం కూడా చేయాలని, మొక్కలు భావితరానికి ప్రణాధారమని కనుక ప్రతి ఒక్కరు మొక్కలు తప్పనిసరిగా నాటాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి కార్యదర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, గౌరవ సలహాదారు పాకాల దుర్గాప్రసాద్, గౌరవాధ్యక్షులు జి.ఎస్ .శంకర్రావు, డాక్టర్ గోళ్ల భూపతిరావు, బోనాల నాగ సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జునరావు, అజీమ్, గంగాధర వీరయ్య, ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి, పామరాజు తిరుమలరావు, ఎల్ వెంకటేశ్వర్లు, డాక్టర్ కృష్ణ ప్రసాద్, తేజ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి జీవన విధానం ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి



అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–ఆదివాసి జీవన విధానం ఆధ్వర్యంలో తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ టీఎస్ఎఫ్‌డిసి రద్దు చేసి ఆ భూములను పేదలకు పంచాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ కృష్ణ ప్రసాద్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త, జర్నలిస్టు క్రాంతి మాట్లాడుతూ కొందరు తమకున్న పలుకుబడితో చట్టాలను తమకు అనుకూలంగా మలుచుకొని ఏజెన్సీ ప్రాంతంలోని అటువీ భూములను కారు చక్కగా లీజుకు తీసుకుంటున్నారని ఆరోపించారు. కేవలం ఎకరం రూ.8 వేల చొప్పున అటవీశాఖకు చెల్లిస్తూ అటవీ అభివృద్ధి పేరుతో వ్యాపారం చేస్తున్నారని అన్నారు. అశ్వారావుపేట మండల పరిధిలో సుమారు 4949 ఎకరాల భూములను గత 48 సంవత్సరాలుగా ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ అనుభవిస్తుందన్నారు. ఈ భూముల్లో అటవీ అభివృద్ధి ఏమాత్రం జరగడం లేదని మరియు వీరి ఇన్నేళ్ళ వ్యాపారంలో ఏనాడూ ఈ ప్రాంత ప్రజలకు విద్య, వైద్యం కోసం ఖర్చు చేసిన దాఖలాలు లేవని అన్నారు. కావున అట్టి భూములను పేదలకు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు సోయం బాబురావు, తాటి రవి, స్వరాజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైభవంగా శోభాయాత్ర

**–వెల్లువిరిసిన ఆధ్యాత్మిక శోభ**

అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)– అయోధ్యలో బాల శ్రీ రాముడు ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మండల కేంద్రం అశ్వారావుపేటలో శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. రామాలయల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.మండల కేంద్రంలో గల వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి పలువురికి అన్నదానం చేశారు. పట్టణంలో శ్రీ రాముడు జెండా పట్టుకొని జై శ్రీ రామ్ అంటూ గ్రామం మొత్తం ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఆంజనేయ స్వామి దేవాలయంలో, రామాలయల్లో పలువురు భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు, హనుమాన్ చాలీసా పారాయణాలు చేశారు. దీంతో పట్టణంలో జై శ్రీరామ్ నినాదాలతో పురవీధులు మారుమ్రోగగా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.



# సమ సమాజం కోసం కార్మిక ,కర్షక, ఐక్యత అనివార్యం

**–లెనిన్ శత వర్ధంతి సభ**
**– సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏ. జె. రమేష్...**



భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్) – సమ సమాజ నిర్మాణం కోసం కార్మిక, కర్షక ఐక్యత అనివార్యమని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ అన్నారు.సిపిఎం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక బండారు చందర్రావు భవన్ లో లేనిన్ శత వర్ధంతి సభ జరిగింది. లేనిన్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి అధ్యక్షతన జరిగినది సభలో ఏ.జే.రమేష్ మాట్లాడుతూ లెనిన్ చనిపోయి 100 సంవత్సరములు గడచిన గాని ప్రపంచవ్యాప్తంగా లెనిన్ రచనలు కార్మిక, కర్షక, సకల ప్రజానీకాన్ని ప్రభావితం చేస్తున్నాయని, ఆయన జీవించిన కాలం కేవలం 54 సంవత్సరాలు అయినా గాని రష్యాలో సోషలిజం జయప్రదం కోసం నిరంతరం శ్రమించి అక్కడ సోషలిజం దేశంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆనాడు 1917లో రష్యాలో సోషలిజం జయప్రదమై అక్కడ ప్రభుత్వ ఏర్పాటు అయిన తరువాత ఆయన బతికిన కాలం ఏడు సంవత్సరాలు అయినా 1990 వరకు సుమారుగా 73 సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా అనేక అభివృద్ధి చెందుతున్న బడుగు బలహీన దేశాలకు ఎంతో ఆర్థిక తోడ్పాటు అందించి ప్రపంచం మొత్తం సమ సమాజం ఏర్పాటు కోసం కృషి చేసినటువంటి లెనిన్ రచనలు నేటికీ అనేక దేశాలలో అనేక వర్గ ప్రజలను ప్రభావితం చేస్తూనే ఉన్నాయని అన్నారు. ఈనాడు సామ్రాజ్యవాద పెట్టుబడిదారీ దేశాలు సంపద మొత్తం కూడగట్టుకుని ఒక్క శాతంగా ఉన్నటు వంటి వారు 99 శాతం గా ఉన్న ప్రజలని పీల్చిపి ప్పిచేస్తూ వారు భోగభాగ్యాలు అనుభవిస్తున్నారని ఇటువంటి సమాజాన్ని రాబోయే కాలంలో ప్రజలు విశ్వసించరు అని ఏనాటికైనా మార్పు అనివార్యమని సమ సమాజం కోసం ప్రజలు తిరుగుబాటు చేస్తారని పేర్కొన్నారు. కావున ఇప్పటికైనా పాలకులు పక్షపాత ధోరణిని విడనాడి అందరికీ కూ డు, గుడ్డ , చదువు, వైద్యం, సమస్థాయిలో అందించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, పట్టణ కమిటీ సభ్యులు ,డి లక్ష్మి ,ఎన్ నాగరాజు ,కోరాడ శ్రీను , భూపేందర్ ,నాగలక్ష్మి ,కనక వేణి ,ఆది, శ్రీను ,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఆంజనేయ విగ్రహ ప్రతిష్టకు ముందుకు వచ్చిన దాత



**రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం.**

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– గత రెండు సంవత్సరాలుగా అసంపూర్తిగా ఉన్న మండల కేంద్రంలోని రాముల వారి గుడి ముందు శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహా ప్రతిష్టకు ముందుకు వచ్చిన మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తిరుకోల్లూరి వెంకటేశ్వర్లు ( పట్వారి వెంకన్న) దంపతులు వారి సొంత ఖర్చులతో విగ్రహ ప్రతిష్టకు పూనుకున్నారు. దీంతో సోమవారం రామాలయ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా పట్టు శాలువాతో సన్మానించారు. గత రెండు సంవత్సరాల క్రితం విగ్రహ ప్రతిష్టకు భూమి పూజ చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాలవల్ల పనులు ముందుకు సాగలేదు. అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట రోజున ఈ దంపతులు ముందుకు వచ్చి విగ్రహ ప్రతిష్టకు పూనుకోవడంతో మండలంలోని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుమారు రూ 3 లక్షల వ్యయంతో నిర్మించనున్న విగ్రహ ప్రతిష్టకు ఈ దంపతులు ముందుకు రావడం హర్షించదగ్గ విషయమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# ఏటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– ఆదివాసి టీచర్స్ ఫెడరేషన్ (ఏటీఎఫ్) నూతన సంవత్సర క్యాలెండర్ ని మండల విద్యాశాఖాధికారి పెండేకట్ల కృష్ణయ్య సోమవారం పడుగోనిగూడెం రామాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కుంజ క్రిష్ణ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఊకె క్రిష్ణ, జిల్లా కార్యదర్శి మోహనరావు, బొల్లి అంజయ్య, కోర్స ఆదినారాయణ, వాసం శ్రీరాములు, చుంచు వెంకటేష్, కల్తీ రామకృష్ణ, తాటి రామకృష్ణ, తాటి ఎల్లయ్య, సూరపాక మంజుల, ఎట్టి అనురాధ, కుర్సం రమేశ్వరి, తులసమ్మ తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు



అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – అయోధ్యలోని బాల రాముడి ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా సోమవారం హైదరాబాదులోని రాజ్ భవన్ లో జరిగే కార్యక్రమానికి హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మారగాని శ్రీనివాసరావు విచ్చేసి తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి భద్రాచలం శ్రీరామచంద్రుని (జ్ఞాపిక) ఫోటో ప్రసాదాన్ని ఆమెకు అందజేసి శాలవాతో సత్కరించారు.

# కక్కిరాల రాజబాబు జ్ఞాపకాలు..

**–అయోధ్య రాముడి విగ్రహ ప్రతిష్ట కు విరాళాలు సేకరణ**



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) – స్వర్గీయ కక్కిరాల రాజబాబు జ్ఞాపకాలు ఆయన మిత్రులకు, అభిమానాలకు కంట తడి ని పెట్టిస్తున్నాయి. మూడు సంవత్సరాలు క్రితం శ్రీ రాముడి జన్మ భూమి అయోధ్య లో రాముడి విగ్రహ ప్రతిష్టకు విరాళాలు సేకరణ లో ఆయన మిత్రులతో కలసి ఎంతో కృషి చేశారు. సోమవారం అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం అంగ రంగ వైభవంగా జరిగింది. ఈ సందర్బంగా స్వర్గీయ రాజబాబు విరాళాల సేకరణలో ముందుండి భక్తి శ్రద్దలతో తన మిత్రులను భాగస్వామ్యం చేసి అయోధ్య రాముడి ప్రతిష్ట నడు ఆయన మిత్రులతో, అభిమానులతో లేకపోవడం పలువురిని దుఃఖ సాగరంలో ముంచేత్తయి. రాజబాబు లాంటి స్నేహితుడేని కోల్పోవడం జిర్ణించుకోలేని అభిమానుల ఆయన జ్ఞాపకాలు నేమారవేసుకుంటున్నారు.

# భద్రాచల పుణ్యక్షేత్రంలో ఘణంగా అయోధ్య ప్రాణ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు





భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ ) – మన భారతదేశం దశాబ్దాల కాలం నాటి నుంచి ఎదురుచూస్తున్న అయోధ్యలో రాములవారి ప్రాణ ప్రతిష్ట మహోత్సవాన్ని పురస్కరించుకొని భద్రాచల పుణ్యక్షేత్రం మైన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి నేతృత్వంలో శోభాయాత్ర వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రా లు ప్రాంతాల నుంచి తరలివచ్చిన వేలాదిమంది రామ భక్తులు జై శ్రీరామ,జై శ్రీరామ అంటూ శ్రీరామ జపంతో పుణ్యక్షేత్రం మారుమ్రోగింది. పట్టణములో శ్రీరామ రథం పై కొలువు తీరిన శ్రీరామచంద్ర స్వామి వారికి శ్రీరామ నామ కీర్తనలతో, భక్తులు స్వామివారికి నీరాజనాలు పలికారు. శ్రీరామరదంపై రామయ్య ఆసీనుడై ఉండగా వేద పండితులు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆధ్వర్యంలో రామాలయం నుండి బయలుదేరి శోభాయాత్ర అంబేద్కర్ సెంటర్ మీదగా తిరిగి రామాలయం వరకు శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శోభాయాత్ర వేడుకల ను నిర్వహించారు. స్వామి వారిని తిలకించడానికి వచ్చిన భక్తుల కోసం అన్న ప్రసాదాలు బెల్లం పొంగలి ప్రసాదాల అందించారు. పురవీధుల గుండా యాత్ర కొనసాగిస్తుండగా భక్తులు కోలాటాలు, శ్రీరామ నృత్యులు, చిన్నారుల నృత్యం ప్రదర్శన, మహిళ భక్తులతో కోలాటాలు, భజన మండలి, డోలు వాయిద్యలు మధ్య భద్రాచల పుణ్యక్షేత్రం భక్తి నామముతో దద్దరిల్లిపోయింది. స్వామి వారిని దర్శించుకున్న రామ భక్తులు మనస్సులోని భక్తిని వెదజల్లి చూచితరించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం దేవస్థానం ఈఓ రమాదేవి, ఏఈఓ లు శ్రావణ్ కుమార్, భవాని రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలు

**–రోడ్డు భద్రత నియమాలు పాటించండి**
**– వెహికల్ ఇన్స్పెక్టర్ తోట తిరుపతి...**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్):– 35వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం రవాణా శాఖ కార్యాలయంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తోట తిరుపతి ఆధ్వర్యంలో వాహనదారులకు డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలు పాటించవలసిన నిబంధనల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీరు వాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. ఇటీవల కాలంలో అత్యధికంగా ద్విచక్ర వాహన ప్రమాదాలు ఎక్కువగా జరగడం ప్రమాదాలలో మరణాల సంఖ్య అధికంగా ఉండటం జరుగుతుంది ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఉషారాణి, టెక్నీషియన్ యాకూబ్ పాషా, భాస్కర్, కార్యాలయ సిబ్బంది, తదితరుల పాల్గొన్నారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అయోధ్య రాముని ర్యాలీ





ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం పురస్కరించుకొని ఇల్లందులో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ ఉమా గణపతి శివాలయం లో ఉదయం నుండి అభిషేకాలు వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మధ్యాహ్నం ఒక గంటకి ఎంతో ఘనంగా వాసవి క్లబ్ సభ్యులు, భారీ సంఖ్యలో మహిళలు పిల్లలు తో ఎంతో ఘనంగా రథయాత్ర కార్యక్రమాన్ని గ్రామం నలుమూలల శ్రీరాములు వారి దర్శనం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలకు వివిధ రకాల ప్రసాదాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు పుల్లూరి సతీష్ కుమార్, జనరల్ సెక్రటరీ ఏలుగూరి మధుబాబు, ట్రెజరర్ సైఫా రాజశేఖర్, వ్యామసాని జనార్దన్ రావు ,తాటిపల్లి సుబ్బారావు,అర్వపల్లి రాధాకృష్ణ గందే సురేష్ రామిడి శంకర్ ,నరేంద్రుల అనుబాబు ముఖ్య వాసవి క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## షైన్ ఎన్జీవో ఆధ్వర్యంలో గవర్నమెంట్ లోన్స్ పై అవగాహన సదస్సు...



భద్రాచలం/ బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)- బూర్గంపాడు మండలంలో వేపలగడ. గ్రామంలో పిఎంఈజి పిజిఎం-ఎఫ్ఎం ఈ పశు సంరక్షణ, సైన్ ఎన్జీవో ఆధ్వర్యంలో గవర్నమెంట్ లోన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ సదస్సులో ముఖ్య అతిథిగా హాజరైన సైన్ ఎన్జీవో కోఆర్డినేటర్ సత్యా మాట్లాడుతూ, రైతులకు గవర్నమెంట్ నుంచి లోన్స్ ఇస్తుందని మన దగ్గర ఉన్నటువంటి సన్నకారి,చిన్నకారి రైతులకి అవగాహన లేక పోవడంతో ప్రభుత్వము నుండి పొందవలసిన లోన్స్ రైతులు పొందలేక పోతున్నారన్నారు. రానున్న రోజుల్లో షైన్ ఎన్జీవో ద్వారా ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు నిర్వహించి ప్రభుత్వా లోన్లు అందే విధముగా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో డైరెక్టర్ ఏం బాబు, సర్పంచ్ చినబాబు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హజరత్ నాగుల్ మీరా మౌలా చాన్ దర్గాలో బాల రాముని ప్రత్యేక పూజలు

**-అయోధ్య అక్షంతలను, ప్రసాదాలను గడపగడపకు అందించిన దర్గా నిర్వాహకులు**



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు పట్టణానికి అనుకొని ఉన్న సత్యనారాయణపురం హజరత్ నాగోల్ మీరా మౌలా చాన్ దర్గాలో మతసామరస్యానికి చిహ్నంగా అయోధ్య బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయోధ్య నుండి తీసుకువచ్చిన అక్షింతలతో పాటు ఐదు రకాల ప్రసాదాలను గడపగడపకు అందించారు. ఈ కార్యక్రమానికి సమీపంలోని సత్యనారాయణపురం గ్రామ భక్తులు అదేవిధంగా పట్టణ ప్రజలు అధిక స్థాయిలో హాజరయ్యారు. అనంతరం సాయంత్రం వేళ వివిధ ప్రదేశాల నుండి వచ్చిన నృత్య కళాకారులచే భరతనాట్య పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన కళాకారులకు బహుమతులు అందజేశారు.



## నిర్మాణాలు చేపడితే చట్ట పరమైన చర్యలు

**-కోర్టు తీర్పు వచ్చేవరకు నిర్మాణాలు చేపట్టవద్దు**

**-తహసీల్దారు, ఎంపీ ఓ**



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-. మండలపరిధిలోని విద్యానగర్ గ్రామ పంచాయతీలోని సర్వే నం 137/1 మరియు 137/3 నుండి 137/9 లో గల 18 ఎకరాల భూమి వివాదంలో ఉన్నదని తహసీల్దార్ కృష్ణ, ఎంపీఓ గుంటి సత్యనారాయణ తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా వివాదంలో ఉన్న ఈ 18 ఎకరాలలో ఎవరు ఇంత కాలం నిర్మాణాలు చేపట్టక పోగ నూతనంగా ప్రభుత్వం ఏర్పడటంతో అట్టి 18 ఎకరాల భూమిలో రాజకీయ నాయకులు, చోటా మోటా లీడర్ల అండ దండాలతో నిర్మాణాలు చేపడుతున్నారు. సదరు భూమి తాలూకా వ్యక్తులు సోమవారం జరిగిన గ్రీ వెన్స్ డే లో జిల్లా కలెక్టర్ కి ఈ విషయమై ఫిర్యాదు చేశారు. స్పందించిన జిల్లా కలెక్టర్ సంభందిత మండల అధికారులకు సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు జారి చేసారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు వివాదంలో ఉన్న అ18 ఎకరాల భూమిని పరిశీలించారు. ఆ 18 ఎకరాల భూమి కోర్టు పరిధిలో ఉన్నదని కోర్టు తీర్పు ఇచ్చేవరకు ఆ స్థలంలో ఎటువంటి నిర్మాణాలు చెప్పట్టవద్దని తెలిపారు. నిర్మాణం చేపడుతున్న వారికి నిర్మాణాలు చేపట్టవద్దని నోటీసులు జారీ చేశారు.అనంతరం వివాదంలో ఉన్న 18 ఎకరాల లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఆ స్థలంలో నిర్మాణాలు చేపడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ పరిశీలనలో గ్రామపంచాయతీ , రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా తీర్థప్రసాదాలు పంపిణీ



లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- అయోధ్యలో శ్రీరాముడి విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండలం హోండా షోరూం ఎదురుగా శ్రీరామ హనుమాన్ భక్తులు అందరూ కలిసి భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రెహమాన్ కొబ్బరికాయ కొట్టి తీర్థ ప్రసాదాలు వారి చేతి ద్వారా భక్తులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వడ్డం సతీష్,ఎంపీటీసీ తేజావత్ భద్రమ్మ,బావ్ సింగ్ సీఎం రమేష్, సర్వేశ్వరరావు, జక్కపల్లి ప్రసాద్ బాబు, శివ, నవీన్, శ్యామ్, జగతాని జగదీష్, జిరాక్స్ రెడ్డి, మహేష్, మాదాసి మాధవరావు,తదితర ముఖ్యులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కుల మతాలకు అతీతంగా శ్రీరాముడి ర్యాలీ..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ట పురస్కరించుకొని సోమవారం మండలంలోని పలు గ్రామాల్లోని దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు, భజనలు, అన్నదానాలు నిర్వహించారు. మండలంలోని మర్రిగూడెం, రాజాపురం, వెంకటాపురం, పెద్దిరెడ్డిగూడెం, గుంపెన, భీమునిగూడెం తదితర గ్రామాల్లో భక్తులు ర్యాలీ నిర్వహించారు. జై శ్రీరామ్, జై శ్రీరామ్ అంటూ గ్రామాల్లో నామస్మరిస్తూ బైక్ ర్యాలీ చేశారు. రాజాపురం గ్రామంలోని శ్రీ చైతన్య విద్యాలయం ప్రిన్సిపాల్ వెంకటకృష్ణ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా విద్యార్థులు ఉపాధ్యాయులు శ్రీరాముడి జండాలు పట్టుకొని శ్రీరామ్ శ్రీరామ అంటూ గ్రామం మొత్తం తిరిగారు. గ్రామంలో పాఠశాల దేవాలయం పక్క పక్కనే ఉండటంతో పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులు కులమతాలకు అతీతంగా ర్యాలీ చేస్తూ అందరికీ దేవుడు ఒక్కడేనని మతాలను గౌరవిస్తూ నినాదంతో ర్యాలీ చేయడంతో గ్రామస్తులందరూ ఆశ్చర్యంగా వీక్షించారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజన కుటుంబాలకు అందాలి



**–భద్రాచలం ఐటిడి ఏ ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్**

భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన గిరిజన కుటుంబాలకు అందాలని భద్రాచలం ఐకెడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక జై న్అన్నారు.సోమవారం ఐటీడీఏ కార్యాలయం లో నిర్వహించిన సమావేశంలో సంబంధిత యూనిట్ అధికారులు సమన్వంతో భద్రాచలం ఐటిఐ ద్వారా ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు నిరుపేదలైన గిరిజనులకు అందే విధంగా కృషి చేయాలని ఆయన తెలిపారు. సోమవారం తన చాంబర్లో నిర్వహించిన గిరిజన దర్బార్ కు మారుమూల గిరిజన ప్రాంతాల నుంచి అర్జీలు సమర్పించడానికి వచ్చిన గిరిజనులనుండి ఆయన అర్జీలు స్వీకరించారు.తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపించారు. గిరిజన మారుమూల ప్రాంతాల నుండి వివిధ అవసరాల నిమిత్తము గిరిజన ధర్మాలలో సమర్పించిన దరఖాస్తులను సంబంధిత యూనిట్ అధికారులు త్వరితి గతిన పరిశీలించి హరులైన కుటుంబాలకు అందజేయాలని ఆదేశించారు.సోమవారం జరిగిన గిరిజన దర్బార్ కు వచ్చిన దరఖాస్తులలో కరెంటు మోటార్ కొరకు భూ సమస్యలు ఆర్ఓఎఫ్ ఆర్ పట్టాలు కొరకు ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు గిరిజనులు దరఖాస్తులను సమర్పించారని గిరిజన దర్బార్లో సమర్పించిన అర్జీలను ప్రత్యేకమైన రిజిస్టర్ లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలను విడతల వారీగా సంక్షేమ పథకాలు అందే విధముగా వెంటనే చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ డిటిఆర్ఓ ఎఫ్ ఆర్ శ్రీనివాస్ అగ్రికల్చర్ ఏడి ఉదయ భాస్కర్ ఏపీఓ పవర్ మునీర్ పాషా మేనేజర్ ఆదినారాయణ నాగభూషణం కృష్ణార్జునరావ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో నోడల్ అధికారిగా బ్యాంక్ మేనేజర్ జగన్

**–ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసిన అభివృద్ధిని వివరించిన మేనేజర్**





చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్ )– మండలపరిధిలోని చుంచుపల్లి తండా,పంచాయితీ అఫిస్ లో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనిలో భాగంగా నోడల్ అధికారిగా విద్యానగర్ కాలనీ యస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ జగన్ పాల్గొని భారతదేశం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పది సంవత్సరాలుగా చేసిన అభివృద్ధిని గురించి గ్రామ ప్రజలకు వివరించారు. జగన్ మాట్లాడుతూ ఇప్పటి వరకు భారత దేశంలో అనేకమంది ప్రజలు నీటి సమస్యలతో భాద పడుతుంటే వారికి నీటి ఇబ్బందులు లేకుండా దేశంలో ఇప్పటి వరకు 13.5కోట్లకు పైగా కుళాయిలు ఏర్పాటు చేశారని తెలిపారు. రైతులకు ప్రతి సంవత్సరం రూ 6 వేలు 11కోట్లకు పైగా రైతులకు ఇప్పటి వరకు రూ 2.6 లక్షల కోట్లను సహాయంగా అందించారని తెలిపారు. పక్క ఇల్లు ఇళ్లు లేని పేద ప్రజలకు ఇప్పటి వరకు 4కోట్లకు పైగా పక్క ఇళ్ల నిర్మాణం అందించారని ,అనేక మంది మహిళలు గ్యాస్ స్టవ్ లేక ఇబ్బందులు పడుతుంటే పొగ లేని వంటిల్లు కోసం ప్రధాన మంత్రి ఉజ్వలా యోజన క్రింద ఇప్పటి వరకు 10కోట్ల గ్యాస్ కనెక్షన్లు అందించారని అదేవిధంగా భారత ప్రభుత్వం చేపట్టిన ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన,బ్యాంక్ స్కింలు,హెల్త్ ఇన్సూరెన్స్,రైతుల వ్యవసాయ రుణాలు కోసం ప్రజలకు అర్దం అయ్యేలా వివరించారు.ఈ కార్యక్రమములో:సర్పంచ్ ధనలక్ష్మి, యం.పి.టి.సి రాంబాబు, డాక్టర్ వారి సిబ్బంది ,పంచాయితీ సెక్రటరీ సత్యనారాయణ, రవి, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ బోర్డు నిర్వహణ పూర్తి పారాధర్శకంగా జరిగేలా చర్యలు



**–దళారులను నమ్మొద్దు**

**–సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్**

కొత్తగూడెంసింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) – కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో ఏసిబి డి.జి..పి సి.వి. ఆనంద్ ఆదేశాల మేరకు ఏసిబి ఉన్నతాధికారులు సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ ని సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తదనంతరం సంస్థ ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ బలరామ్ ఏసిబి, సింగరేణి విజిలెన్స్ అధికారులతో సింగరేణి సంస్థ లో జరిగే మెడికల్ బోర్డు విషయమై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా బలరామ్ మాట్లాడుతూ సంస్థ లో పనిచేసే ఉద్యోగులు ఎటువంటి దళారులను ఆశ్రయించవలసిన అవసరం లేదని మెడికల్ బోర్డు నిర్వహణ పూర్తి పారాధర్శకంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మెడికల్ బోర్డు లో పైరవిలకు తావు లేకుండా చేస్తామని, గతంలో మెడికల్ బోర్డు లో పైరవీలు చేయిస్తామనే నెపంతో డబ్బులు వసూలు చేసిన కొంత మంది ఉద్యోగుల పై కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకున్నామని, పలువురు ఉద్యోగులను డిస్మిస్ కూడా చేయడం జరిగినదని తెలిపారు. ఇక ముందు కూడా మెడికల్ బోర్డు నందు పైరవీలు చేయిస్తామనే నెపంతో ఎవరైనా ఉద్యోగులు డబ్బులు వసూలు చేసినట్లైతే సంస్థ పరంగా కఠిన క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, అవసరమైతే క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఏసిబి ఉన్నతాధికారులు మాట్లాడుతూ సంస్థలో పనిచేసే అనుమానాస్పద ఉద్యోగుల కదలికలపై పూర్తి నిఘా వుంచుతున్నామని ఒకవేళ ఎవరైనా మెడికల్ బోర్డులో పైరవీల నెపంతో ఉద్యోగులనుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసినట్లైతే చట్టపరంగా కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

## దేవాలయ చోరీ నిందితుడికి శిక్ష..

అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండల పరిధిలోని జానకిపురం గ్రామ శివారులోని సత్యమ్మ గుడి లో చోరీ చేసిన నిందితుడికి సోమవారం శిక్ష పడింది. వివరాలు ఇలా ఉన్నాయి. జానకిపురం గ్రామ శివారులోని సత్యమ్మ గుడిలో గుర్తుతెలియని వ్యక్తి గత జూన్ నెలలో హుండీ పగలగొట్టి నగదు ఎత్తుకుపోవడంతో గ్రామస్తులు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ఐ షాహిన కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దేవాలయంలో చోరీ చేసినది చుంచుపల్లి మండలం పాలవాగు గ్రామానికి చెందిన మడవి భద్రయ్య గా గుర్తించి విచారణ చేయగా నిందితుడు దొంగతనం చేసినట్లు ఒప్పుకోక రిమాండ్ కు తరలించారు. సోమవారం కొత్తగూడెం కోర్టులో విచారణలో భాగంగా ద్వితీయ అడిషనల్ జేఎఫ్సిఎం జడ్జి సుచరిత నిందితుడు మడవి భద్రయ్యకు 8 నెలల జైలు శిక్ష విధించారు. ఇన్వెస్టిగేషన్ అధికారిగా ఎస్సై షాహిన, ఏపీపీ విశ్వశాంతి, కోర్ట్ కానిస్టేబుల్ సురేష్, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ హరి గోపాల్ లు ఈ కేసులో ముఖ్యపాత్ర పోషించారు.

## జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ

**–ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్**



కొత్తగూడెంటౌన్,సూర్య (మేజర్ న్యూస్)– భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు భవన సముదాయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ న్యాయశాఖ ఉద్యోగుల డైరీలు, క్యాలెండర్లను సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల అధ్యక్షుడు రామిశెట్టి రమేష్, ఖమ్మం జిల్లా న్యాయశాఖ అధ్యక్షులు శ్రీనివాసరాజు, గౌరవాధ్యక్షుడు నిమ్మల మల్లికార్జునరావు, హానరరీ అధ్యక్షుడు వాసం రమేష్, ఉపాధ్యక్షుడు దీకొండ రవికుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రామకృష్ణ, కోశాధికారి లగడపాటి సురేష్, ఉపాధ్యక్షులు మీనా కుమారి, ప్రమీల,కృష్ణకుమారి, జాయింట్ సెక్రటరీలు హెచ్ సత్యనారాయణ,బీ. మారేశ్వరరావు, ఏం. స్వామినాథన్, స్పోర్ట్స్ రిప్రాజెన్టేటివ్ డి.సిద్ధార్థ శంకర్, ఈసీ మెంబర్లు,ఎస్కే తాజుద్దీన్ బాబా ఎం రామ తులసి, జి ఉష వి.కోటేశ్వరరావు, జి మాధవరావు, యూ.సుశీల, ఎస్ కే. మహబూబిన్నిస్సా బేగం, సయ్యద్ యూసఫ్, డి హైమావతి, బి రమేష్, కాల్వ రమేష్ లు పాల్గొన్నారు.

## జగదాంబ సెంటర్ రామాలయం లో విస్తృత పూజలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–స్థానిక జగదాంబ సెంటర్ రామాలయంలో మహిళలు విస్తృత పూజలు నిర్వహించారు.అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.ఆలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో వైభోవపేటంగా అలంకరించారు. మధ్యాహ్నం 12.05 నిమిషాలకు అయోధ్యలో ప్రధాని నరేంద్ర మోడీ బాల రాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా భక్తులు టీవీలో వీక్షిస్తూ జైశ్రీరామ్... జైశ్రీరామ్ అంటూ దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి సంతోష్ కుమార్ శర్మ తోపాటు కమిటీ సభ్యులు శనిగారపు లక్ష్మణ్, నాగిరెడ్డి,రంగయ్య,సాయి,బెడిదం బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా, బ్లాకుల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలి

**-వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక**






కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- జిల్లా, బ్లాకుల అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా, బ్లాకుల అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు రూపకల్పన, గణతంత్ర దినోత్సవ వేడుకలు. దిశా కమిటి సమావేశం తదితర అంశాలపై అన్ని శాఖల అధికారులతోను, వీడియో కాన్ఫరెన్సు ద్వారా తహసిల్దార్లు, యంపిడిఓలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరుకు స్థానిక సంస్థలు కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయాలని చెప్పారు. 29 అంశాలపై జిల్లా బ్యాకు నివేదికలు తయారు చేయాల్సి ఉన్నట్లు చెప్పారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పన, మహిళా సాధికారిత, సామాజిక న్యాయం, అందరికీ ఆరోగ్యం, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహణ తదితర అంశాలపై ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు. కార్యాచరణ ప్రణాళికలు రూపకల్పనలో గ్రామాల అభివృద్ధికి అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఈ ప్రణాళికలు దోహదం కావాలని చెప్పారు.ప్రతిపాదనలు పంపేందుకు జారీ చేసిన ప్రొఫార్మాలో అన్ని వివరాలను నమోదు చేయాలని చెప్పారు. ప్రజలకు ఉపయోగపడే పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. గతంలో చేపట్టిన పనులు కాకుండా నూతనంగా అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను పరిగణనలోకి తీసుకోవాలని, అట్టి ప్రతిపాదనలకు తప్పనిసరిగా రిమార్కులు నమోదులు చేయాలని ఆమె చెప్పారు. ఈ నెలాఖరు వరకు నివేదికలు అందచేయాలని చెప్పారు. గ్రామ పంచాయతీ ప్రణాళికలు పర్యవేక్షణకు డిపిఓ రమాకాంత్, మండలస్థాయి ప్రణాళికలు పర్యవేక్షణకు జడ్పి సిఈఓను నోడల్ అధికారులుగానియమించినట్లు చెప్పారు. అనంతరం గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు గురించి మాట్లాడుతూ ఈ నెల 24వతేదీ వరకు అన్ని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ప్రియాంక అల అధికారులను ఆదేశించారు. వేడుకలు నిర్వహణపై నిర్వహించిన సమావేశంలో అధికారులకు పనులు అప్పగించినట్లు చెప్పారు. అప్పగించిన పనులను 24వ తేదీ వరకు పూర్తి చేయాలని చెప్పారు. అసెట్స్ పంపిణిపై సంక్షేమ శాఖల అధికారులు నివేదికలు డిఆర్డిఓ కార్యాలయంలో అందచేయాలని చెప్పారు. అలాగే వివిద అబివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఆయా శాఖల అధికారులు స్టాళ్లు ఏర్పాటుకు జాబితా అందచేయాలని చెప్పారు. మైదానాన్ని పరిశుభ్రం చేపించాలని మున్సిపల్ కమిషనర్కు సూచించారు. సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని చెప్పారు. వేదికను పూలతో సుందరంగా అలంకరించాలని ఉద్యానశాఖాధికారి మరియన్నకు సూచించారు. పాఠశాలల విద్యార్థులచే దేశభక్తికి సంబంధించిన అంశాలపై సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని డిఈఓకు సూచించారు. మైదానంలో అత్యవసర వైద్య చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. ఈ నెల 25వ తేదీన ఐడిఓసిలో ఉదయం 10 గంటలకు దిశా కమిటి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్ని శాఖల అధికారులు గత సమావేశంలో చర్చించిన అంశాలపై తయారు చేసిన యాక్షన్ టేకెన్ రిపోర్టుతో హాజరు కావాలని చెప్పారు. అధికారులు సమావేశంపై సమగ్రమైన అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్స్పష్టం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, ఏఎస్పి విజయబాబు, జడ్పి డిప్యూటి సిఈఓ నాగలక్ష్మి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహాసభలను జయప్రదం చేయండి.టిపిటిఎఫ్




టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) - రాష్ట్రంలోని టీచర్లకు పదోన్నతులలో టెట్ నుండి టీచర్లకు మినహాయింపు ఇవ్వాలని, ఫిబ్రవరి 11 ,12వ తేదీలలో ఖమ్మంలో జరిగే మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ సోమవారం తెలిపారు. జిల్లా ప్రజా పరిషత్ పాఠశాల సులానగర్ లో ప్రధానోపాధ్యాయులు జి.దేవదాస్, గిరిజన ఆశ్రమపాఠశాలకోయగూడెంలో ఇన్చార్జిప్రధానోపాధ్యాయులు బి.బాలరాజు, టీఎస్ ఏటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.శ్రీనివాసరావు, జెడ్పిహెచ్ఎస్ ముత్యాలంపాడులో ప్రధానోపాధ్యాయులు డి.రామ్ చందర్ సింగ్ లు ఫిబ్రవరి 11,12వ తేదీలలో ఖమ్మంలో జరిగే టిపిటిఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల పోస్టర్ ఆవిష్కరణ చేసినట్లు తెలిపారు . మహాసభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సీతక్క, ప్రొఫెసర్ జగన్మోహన్ సింగ్,ప్రొఫెసర్ జి.హరగోపాల్, బుర్రా వెంకటేశం,ఏ.శ్రీదేవసేన, బుర్రా రమేష్, ఏ.నరసింహారెడ్డి ప్రొఫెసర్ సి.కాశీం, ప్రొఫెసర్ కోదండరాం, ఎన్.వేణుగోపాల్, చందనా చక్రవర్తి,పి.ప్రసాద్ హాజరవుతున్నారని అన్నారు.రాష్ట్రంలో కామన్ స్కూల్ విధానాన్ని తీసుకురావాలని,అసమానతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.గత పాలకులు ప్రైవేటు విద్యారంగాన్ని ప్రోత్సహించారని,కొఠారి కమిషన్ సిఫారసుల ప్రకారం రాష్ట్ర బడ్జెట్లో 30 శాతం నిధులు విద్యారంగానికి కేటాయించాలని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లోనే 22 వేల ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని,పెండింగ్ బిల్లులన్నింటినీ వెంటనే వ్యక్తిగత ఖాతాలలో జమ చేయాలని,పెండింగ్లో ఉన్న మూడు డిఏ లను వెంటనే విడుదల చేయాలని,ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతులపై దృష్టి పెట్టి వెంటనే నిర్వహించాలని, జీవో 317 లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్పౌజ్ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని, సిపీఎస్ ను రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని,గిరిజన సంక్షేమ శాఖ, కేజీబీవీ లలో పనిచేస్తున్న సిఆర్టిలను రెగ్యులర్ చేసి ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని,గిరిజన సంక్షేమ శాఖ కన్వర్టెడ్ ఆశ్రమ పాఠశాలల్లో రెగ్యులర్ పోస్టులను మంజూరు చేయాలని కోరారు.ఈ కార్యక్రమాలలో జిల్లా కౌన్సిలర్ ఈ.ముత్తయ్య, మండల కార్యదర్శులు బి.శ్రీనివాస్, ఎం.శారద, కార్యకర్తలు, ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, ప్రశాంతి, కృష్ణ, సరోజ, కిషోర్, హైమావతి, లక్ష్మణ్, బాలు, శ్రీనివాస్, సునీత, టి.శ్రీనివాసరావు, జె.సామ్య, సిహెచ్.వీరన్న, పి.పాపారావు, సిహెచ్.జానకి, కే.శ్రీదేవి, బి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు భద్రాద్రి జిల్లా నుండి గిరిజన రైతు దంపతులకు ఆహ్వానం



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్)- ఢిల్లీలో జనవరి 26న నిర్వహించనున్న గణతంత్ర వేడుకలకు ఉద్యానవన శాఖ తరపున భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం కమలాపురం గ్రామానికి చెందిన గిరిజన రైతు దంపతులు పెనుబల్లి గంగరాజు, లక్ష్మి గణతంత్ర వేడుకల్లో పాల్గొనే అవకాశం దక్కిందని జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న తెలిపారు. మారు మూల గిరిజన గ్రామానికి చెందిన ఈ రైతు దంపతులు డ్రాగన్ ఫ్రూట్, ఆయిల్ పామ్, మామిడి, జామ, సీతాఫలం, ఆపిల్ బేర్, కూరగాయలు, మొదలైన ఉద్యాన పంటలు సాగులో ఆధునిక పద్ధతులు అయిన బిందు సేద్యం, మల్చింగ్, సేంద్రియ పద్ధతులు పాటిస్తున్నారని ఆయన చెప్పారు. గిరిజన రైతు దంపతులను జిల్లా ఉద్యాన అధికారి జినుగు మరియన్న అభినందించారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహా అన్నదానం



చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో విద్యానగర్ కాలనీలోని తమ్మిశెట్టి విజయ్ రైస్ షాపులో అయోధ్యలోనిశ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ముందుగా శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు వారణాసి సురేష్ బాబు మాట్లాడుతూ శ్రీరాముని విశిష్టతను వివరించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి ప్రసాదం తో పాటు క్యాలెండర్ , శ్రీరాముని అక్షింతలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి వందనపు భద్రం, వైస్ ప్రెసిడెంట్ తమ్మిశెట్టి మహేష్, కొదుమూరి శ్రీనివాసరావు, కంభంపాటి రమేష్ , గుడాల అచ్యుత్ , పల్లపోతు సాయిబాబా , బిజెపి మండల అధ్యక్షుడు రాయుడు నాగేశ్వరరావు , ఆర్యవైశ్య సంఘ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## శ్రీ బాలా రామచంద్రుని మహా ప్రసాదం వితరణ

చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- అయోధ్యలో శ్రీ బాల సీతారామచంద్ర ని విగ్రహ ప్రతిష్ట మహొత్సవాన్ని పురస్కరించుకొని చుంచుపల్లి మండలం బాబు క్యాంపు లో గల శ్రీ వాసవి సూపర్ మార్కెట్ లో శ్రీ బాలా రామచంద్రుని మహా ప్రసాదం వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి మండల ఆర్యవైశ్యులు బొడ్ల నాగేశ్వరావు, మరియు కొండా వెంకటేశ్వర్లు, వారణాసి సురేష్, తేరాల వీరభద్రం, నాగు బండి రాంబాబు, దాచేపల్లి పిచ్చయ్య, తమ్మిశెట్టి రమేష్, దాచేపల్లి సునీల్, తమ్మిశెట్టి అశోక్ , దాచేపల్లి హరి కృష్ణ, ఆంజనేయులు,దొడ్డ అవినాష్ గుప్తా, చందా మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో ఎన్నికల సందడి



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు దృష్టి సారించింది నాలుగేళ్లుగా పాఠశాలకు కమిటీలు లేకపోవ డంతో జవాబుదారితనం లేకుండా పోయిం దన్న చర్చ సాగింది ఉపాధ్యాయులు పాఠశాల కమిటీల మధ్య సమన్వయం చేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడం కోసం ఈ నిర్ణయం తీసుకు న్నారు ప్రభుత్వ పాఠశాల లేని ఊరు ఉండ వద్దని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే త్వరలోనే మెగా డీఎస్సీ వేయడం ద్వారా ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా లేకుండా చూడనున్నారు దీంతోపాటు నిర్దేశించిన విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్య ఉండేలా ఉపాధ్యాయులతో పాటు కమిటీలు కూడా కృషి చేయాల్సి ఉంటుంది ప్రభుత్వ పాఠశాలలకు ప్రైవేటు పాఠశాలలకు పోటీ ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలను మెరుగుపరిచి విద్యార్థులను ఆకర్షించనున్నారు గత ప్రభుత్వం మన ఊరు మనబడి పేరుతో పాఠశాలలకు నిధులు కేటాయించిన సం గతి తెలిసిందే అయితే మొదటి విడత పను లు ఇంకా పూర్తి కాలేదు మౌలిక సదు పాయాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాల పరిస్థితులు మెరుగుపడనున్నాయి. ఆయా పాఠశాలలో నీటి సౌకర్యంతో పాటు మరు గుదొడ్లు విద్యుద్దీకరణ తాగునీటి సరఫరా సౌకర్యాలు కల్పించనున్నారు ఈ సౌకర్యాలు కల్పించ డంతోపాటు పాఠశాలలో కమిటీలు ఏర్పాటు చేసే ఉపాధ్యాయ కమిటీ భాగస్వామితో గణనీయంగా పాఠశాలలో మార్పులు వస్తాయని భావిస్తున్నారు. ఇప్పటికే స్కూల్లో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. 29వ తారీకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యా కమిటీ ఎన్నికలు నిర్వహిస్తారు.

# మిషన్ భగీరథ నీరు సురక్షితమైంది

## -ప్రతీ ఇంటికి కుళాయి ద్వారా నీటి సరఫరా

## -మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్.శ్రీనివాస్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో మిషన్ భగీరథ ప్రభుత్వం సురక్షితమైన నీటిని సరఫరా చేస్తుందని మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ కింద ఉన్న గ్రామాలలో భాగంగా ఖమ్మం జిల్లా,నేలకొండపల్లి మండలం లోని తిరుమలాపురం గ్రామంలో సోమవారం మిషన్ భగీరథ నీటి సరఫరా ను పరిశీలించారు.ప్రతీ ఇంటికి తిరిగి నీటి సరఫరా ఎలా వస్తుందని ప్రజలను అడిగి తెలుసుకున్నారు.ఐదు చోట్ల మిషన్ భగీరథ ట్యాప్ లు పని చేయకపోవటంతో వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. నీటిని తాగుతున్నారా లేదా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు పలు సూచనలు,సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం కులాయి ద్వారా ఇంటింటికి సురక్షిత మంచినీరులు మిషన్ భగీరథ నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు నిత్యవసర కోసమే కాకుండా తాగునీటి కోసం వాడుకోవాలని సూచించారు. దానివలన నీటిలోని లవణాలు శరీరానికి అందుతాయని అన్నారు. నీటి ద్వారా సక్రమించు వ్యాధులు కూడా రావని మిషన్ భగీరథ నీరు సురక్షితమైందని అన్నారు. మిషన్ భగీరథ నీటి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎక్కడ లోపాలు లేకుండా నీటిని సరఫరా చేయాలని సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి కుటుంబం మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డబ్ల్యూఎస్. యస్ ఈ.సదా శివకుమార్, డి ఈ ఈ.ఓ ప్రకాష్,ఏ ఈ భాస్కర్, పంచాయితీ కార్యదర్శి మహేష్ రెడ్డి,సిబ్బంది తిరుపతి,రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# యువత చట్టాలను సద్వినియోగం చేసుకోవాలి

## -రహదారుల వెంట మితిమరి వ్యవహరిస్తే చర్యలు తప్పవు




**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

యువత చట్టాలను సద్వినియోగం చేసుకోవాలని నేలకొండపల్లి ఏఎస్సై కె. కోదేశ్రాచు సూచించారు.మండల కేంద్రంలోని సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...యువతీ, యువకుల కోసం అనేక చట్టాలను రూపొందించారని అన్నారు. ఆపద సమయంలో బాలికలు 100 నెంబర్ వినియోగించుకోవాలని సూచించారు. యువకులు రహదారుల వెంట ర్యాగింగ్, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపే సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

మితిమిరితే సహించేది లేదని హెచ్చరించారు.డ్రగ్స్, గంజాయి లాంటి విక్రయాలు జరిగినా,ఎక్కడైన ఉన్నట్లు తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రజలను చైతన్యం చేయాల్సిన బాధ్యత మీ అందరిపై ఉందని అన్నారు. చదువుతోపాటు సామాజిక సేవలు ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారాములను దర్శించిన మట్టా దయానంద్



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

పాత కుప్పనగుంట్ల, కుప్పెనగుంట్ల గ్రామాల్లోని రామాలయాల్లో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయోధ్యలో బాల రాముని విగ్ర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా పెనుబల్లి మండలంలోని కుప్పెనగుంట్ల, పాత కుప్పనగుంట్ల గ్రామాల్లోని రామాలయంలో శ్రీరామ నామస్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించి విచ్చేసిన భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన ప్రసాదాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మట్టా దయానంద్ శ్రీరామచంద్రమూర్తిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. శ్రీరాముని ఆశీస్సులు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని శ్రీరామచంద్రమూర్తిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో చీకటి రామారావు, పొట్లపల్లి వెంకటేశ్వరరావు, గూడూరు మాధవరెడ్డి, కొప్పుల వెంకటేశ్వర్లు, నారాయణవరపు శ్రీనివాసరావు, కావిటి సత్యనారాయణ, పసుమర్తి విశ్వనాథ్, వసుమర్తి ఉమా, గద్దె శ్రీను, కీసర వెంకటేశ్వర రెడ్డి, కర్రి కమలాకర్, ఉల్లాస శ్రీనివాసరావు, గోసు రాజేశ్వరరావు, మామిళ్ళ సత్యనారాయణ,తోట కృష్ణ, శివ, కొప్పుల కుటుంబరావు, ఉలాస వెంకటేశ్వరావు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా మహా అన్నదానం



**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్:-**

ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామం రామాలయంలో హిందువుల ఆరాధ్య దైవం అయినటువంటి అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా కందుల రంగారావు అంజలి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర రెవిన్యూ మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, మాట్లాడుతూ అయోధ్యలో రామాలయం నిర్మాణం సందర్భంగా భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా కూడా గ్రామ గ్రామాన ఒక పండుగ వాతావరణం నెలకొన్న ఉందని, అయోధ్యలో రామాలయం నిర్మించాలన్న సుమారు 500 సంవత్సరాల కల నేడు నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కోట రాంబాబు, ముదిగొండ మండల పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్చార్జి దేవరపల్లి అనంత రెడ్డి, కందుల దేవేంద్రం, షేక్ మదర్ సాహెబ్, మీగడ శ్రీనివాస్ రావు, మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దరిపల్లి ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ యూత్ వీక్‌లో భాగం గా కల్చరల్ డే



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్ )**

నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ అధికారి కమర్తపు భానుచందర్ ప్రోత్సాహంతో, డాక్టర్ దరిపల్లి కిరణ్ సహకారంతో, ఖమ్మం రూరల్ మండలం నందుగల దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కాలేజీలో కల్చరల్ దే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలేజీ యువత ఉత్సాహంగా సంగీతాలాపన నృత్య ప్రదర్శన చేశారు. ఇందుకు సహకరించినందుకు కాలేజ్ యాజమాన్యానికి డాక్టర్ డి కిరణ్ కుమార్ కి నెహ్రూ యువ కేంద్ర తరుపున ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో నెహ్రూ యువ కేంద్ర వాలంటీర్స్ గాదె మనస్విని కదారి ఉష పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం 23 జనవరి 2024

# ఊరూరా జై శ్రీరామ్...జై జై శ్రీరామ్ ...

## -పలు గ్రామాలలో అన్నదానం...






**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
అయ్యోధ్యలో జరిగే బాల రామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మండలంలోని ఊరూరా జై శ్రీరామ్,జై జై శ్రీరామ్ అంటు నినదాలు,బైక్ ర్యాలీల తో మారుమ్రోగింది.సోమవారం అయోధ్య రామయ్య ఆలయ ప్రారంభోత్సవ సందర్భంగా తెల్లవారు జామున వాకిట్లలో ముగ్గులు వేసి మామిడి తోరణాలతో అలంకరించుకున్నారు.వాకిట్ల ముందు శీత రాములోరి చిత్రపటాన్ని గీసి భక్తిని చాటు కున్నారు.ఆయా గ్రామాలలో గల ఆలయాల వద్ద ప్రత్యేక పూజలు చేశారు.సీత రాముల స్వామిలోరి ఫోటో కు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు చేస్తూ నైవేద్యం సమర్పించారు. చిన్నగోపతి, అమ్మపాలెం, అనంతరం, గుబ్బగుర్తి ,పెద్దమునగాల, తుమ్మలపల్లి, కొణిజర్ల, లింగగూడెం, రాజ్యతండా తో పాటు పలుగ్రామాలలో భక్త బృందం ఆధ్వర్యంలో 41 వచనాలతో కూడిన అనుమాన్ శాలీషా ను నిర్వహించారు.అయోధ్యలో జరిగే కార్యక్రమాన్ని భక్తులు వీక్షించే విధంగా పలు చోట్ల ఎల్ ఈ డి టివి లను ఏర్పాటు చేసి వీక్షించారు.ఆషాఢ బహుళ పాడ్యమి శ్రావణం మధ్యాహ్నం 12.48 నిమిషాలకు ప్రారంభ ముహూర్తానికి జరిగిన అయోధ్య ఆలయాన్ని ప్రారంభి ంచిన వెంటనే పలుగ్రామాలలో అన్నదానం కార్యక్ర మాన్ని ప్రారంభిం చారు.తనికెళ్ల గ్రామంలోని అయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో భక్తుల సహకా రంతో మెయిన్ రోడ్ వద్ద భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ ను నియంత్రించారు. శీత రాముల స్వామి వారి విగ్రహాలతో (ఫోటో) సాయంత్రం సమయంలో ఊరేగింపు చేస్తూ జై శ్రీరామ్ అంటూ భక్తులకు దర్శనం భాగ్యం కల్పించి తీర్ధ ప్రసాదులు భక్తులకు అందించారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ కు ఎంపికైన బిఆర్ పురం విద్యార్ధి



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**
రాష్ట్రస్థాయి సైన్స్ ఫేర్ కు బురద రాఘవపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి నవదీప్ ఎంపికయ్యాడు. ఈనెల 23, 24, 25 తేదీలలో జరిగే రాష్ట్ర స్థాయి సైన్స్ ఫేర్ కు ఈ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈనెల 20, 21 తేదీలలో ఆన్లైన్ మోడ్ లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెర్ లో 187 ప్రదర్శనలు రాగా అందులో బిఆర్ పురం హై స్కూల్ నుంచి ఆరు ప్రదర్శనలను విద్యార్థులుప్రదర్శించారు. వ్యవసాయరంగం అనే విభాగం నుంచి 8 వ తరగతి విద్యార్థి నవదీప్ రూపొందించిన రైతులను పాము కాటు నుండి కాపాడట" అనే ప్రదర్శనకు జిల్లా స్థాయిలో ప్రథమ బహుమతి పొందింది. కాంపిటేషన్ ధి%శీ%కింగ్ అనే విభాగం నుంచి 9 వ తరగతి విద్యార్థులు అభిలాష్, వికాస్కుమార్,లు రూపొందించిన నోకాస్ట్,- లో కాస్ట్ మైక్రోస్కోప్ ప్రదర్శన జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించింది. వీరికి గైడ్ టీచర్ గా భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు పొట్ట రామారావు వ్యవహరించారు. సైన్స్ ఫెర్ లో పాల్గొన్న విద్యార్థులను, బహుమతులు సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్ ను హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు అభినందించారు.

# రేగులచలక మాజీ ఎంపీటీసీ సభ్యురాలు కన్నుమూత



**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**
జనవరి 22 రఘునాథ పాలెం మండలం రేగుల చలక గ్రామనికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్య రాలు అనారోగ్యంతో కన్నీపోగు ముత్తమ్మ మృతి చెందారు వారి కుటుంబాన్ని రేగులుచలక మాజీ సర్పంచ్ ఎండపల్లి సత్యం, కోయచలక ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రరావు, కోయచలక మాజీ ఉప సర్పంచ్ మేళ్లచెరువు రాంప్రసాద్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, ఎండపల్లి జగన్మోహనరావు, వెంకటేష్, మాధంశెట్టి సీతారాములు, సీనియర్ నాయకులు బలుసు పాటి యేసయ్య, రేగులచలక ఎంపీటీసీ సభ్యురాలు బలుసుపాటి సుజాత, నాగేశ్వరరావు, శేషయ్య, అయోధ్య, కన్నీపోగు వెంకటేశ్వర్లు, పగిడి ముక్కల వెంకటేశ్వర్లు, కన్నె పోగు నాగేశ్వరరావు వీరయ్య, తదితరులు నివాళులర్పించి కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరికలు



**రఘునాధపాలెం సూర్య మేజర్ న్యూస్**
జనవరి 22 రఘునాథపాలెం మండలం కోయచలకలో మాజీ సర్ప ంచ్ మేళచెరువు రాంప్రసాద్ ఆధ్వర్యంలో పలు కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లోకి చేరికలు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రేగుచలక మాజీ సర్పంచ్ ఎండపల్లి సత్యం, కోయచలక ఉప సర్పంచ్ చెరుకూరి పూనచంద్రరావు, సీనియర్ నాయకులు మాదంశెట్టి హనుమంతరావు, గ్రామ శాఖ అధ్యక్షులు చెరుకూరి సీతారాములు, చెరుకూరి ముత్తయ్య, మాదంశెట్టి సీతారాములు, అమరం అప్పారావు, కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుపు రామాచారి, తోట పుల్లయ్య, మాదాసు వెంకటేశ్వర్లు, బలుసు పాటి యేసయ్య, శేషయ్య, రాము, మేడి అయోధ్య, నకిరేకంటి రాము, బెల్లంకొండ విశ్వనాధ%శీ%, బలుసుపాటి నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోట పెంటయ్య, అమరం పరమయ్య పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగింపులోనూ పక్షపాతమే



**సత్తుపల్లి సూర్య మేజర్ న్యూస్**
ఫుట్ పాత్ ఆక్రమణలపై చర్యలు తీసుకుంటున్న మున్సి పల్ అధికారులు వాటి తొల గింపులో పక్షపాతం చూపుతు న్నారని వాపోతున్నారు వ్యాపారులు. సోమవారం మున్సిపాలిటీ ఆద్వర్యంలో పట్టణంలోని పాత సెంటర్ నుండి రోడ్డుకిరు వైపులా ఫుట్ పాత్ ఆక్రమణలకు సంబందించి వ్యాపారులు ఫుట్ పాత్ పై ఏర్పాటు చేసిన నేమ్ బోర్డులు,చిరు వ్యాపారాలు చేసుకుంటూ ఏర్పాటు చేసుకున్న షెడ్డులు,తదితర వాటి తొలగుంపు కార్యక్రమం చేపట్టారు.ఈ క్రమంలో కొందరి వ్యాపారుల నెమ్ బోర్డులు, షెడ్డులు,కూరగాయల బండ్లను నిర్దాక్షిణ్యంగా తొలగించిన అధికారులు మరికొందరు ఏర్పాటు చేసుకున్న వాటి వైపు కన్నెత్తి చూడకపోవటంతో వ్యాపారులు అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై కమిషనర్ సుజాతను వివరణ కోరగా ఆక్రమణలు తొలగింపులో ఎటువంటి పక్షపాతం లేదని, కొందరు వ్యాపారులు తామే తొలగించుకుంటామని తమకు తెలపడంతో వారికి అవకాశం కల్పించడం జరిగిందని, ఇందులో ఎటువంటి పక్షపాతం లేదన్నారు. ఆక్రమణల విషయంలో వెనక్కి తగ్గేదే లేదని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. ఇచ్చిన గడువులోగా ఆక్రమణలు తొలగించకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

# పి ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ అందజేత



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**
ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీలో (పీఎస్ఆర్) చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ, కాంగ్రెస్ నాయకులు క్రికెట్ కిట్టును క్రీడాకారులకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు దండి రంగారావు వెంపటి సురేందర్, పాలేరు నియోజకవర్గం కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్యా సురేష్ నాయక్ నాయకులు వెంపటి రవి, ఎన్ పి చారి, శశి రెడ్డి ,ఎం డి హుస్సేన్, రాజు, భుజంగ రెడ్డి ,రమేష్ ,శ్రీనివాస్ రెడ్డి ,శివలింగం, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నోట రాముడి మాట

## -సర్వాంగ సుందరంగా రామాలయం



**ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:**
అయోధ్య రామ మందిరంలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం మండ లం మొత్తం రాముడి మాట, రామనామ స్మరణతో మారు మ్రోగాయి ఉదయం ఇళ్ళ ముందు రంగు రంగుల ముగ్గులను అలంకరించారు. ఇళ్ళ పైన రాముని జెండాలను ఏర్పాటు చేశారు. గ్రామాల్లోని దేవాలయాలను సర్వా%శీ%గ సుందరంగా తీర్చిదిద్దారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు, భజనలు చేశారు. గ్రామల లో రామభక్తులు ర్యాలీలు నిర్వహించారు. ఏన్కూర్,టిఎల్ పేట, నాచారం, తిమ్మారావుపేట, రాజలింగాల,జన్నారం తదితర గ్రామాల్లో ర్యాలీలు జరిపారు. జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. చిన్నారుల సైతం జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. టిఎల్ పేటకు చెందిన మునిగడప గీతాన్విత, శ్వేతాన్విత అనే చిన్నారులు అలరించిన భక్తి పాట ఆకట్టుకుంది. పల్లెలన్నీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. భక్తి భావం ఉప్పొంగింది.సాయంత్రం ఐదు దీపాలను వెలిగించారు.

# తాటిపూడిలో రాములోరి కల్యాణం



**వైరాసూర్యమేజర్ న్యూస్::**
వైరా మండలం తాటి పూడి గ్రామంలో అయో ధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవ సందర్భంగా గ్రామంలో రాములోరి కళ్యాణం ని నిర్వహించారు. ఉదయం నుండి పెద్ద ఎత్తున భక్తులు ఆలయం వద్దకు చేరుకొని పూజలు నిర్వహించారు. ఆలయం మొత్తం శ్రీరామనామంతో మారు మోగింది .యువజన కాంగ్రెస్ నాయకులు జవ్వాజి నాగరాజు జావ్వాజి అశ్విని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జావ్వాజి నాగరాజు మాట్లాడుతూ రాములోరి కళ్యాణమంటే లోక కళ్యాణమని అయోధ్యలో రామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామంలో ప్రజలు పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జవ్వాజి నాగరాజు దంపతులులితాత నిర్మల, తాటికొండ శ్రీనివాస్ శాస్త్రి, జవాజి రాంబాబు, ఏపూరి శ్రీనివాసరావు, జవాజి నాగేశ్వరరావు, రేగళ్ల నాగమణి, సపసాల శ్రీనివాసరావు తదితరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయోధ్య బాల రాముని ప్రాణ ప్రతిష్టను వీక్షించిన ప్రజలు

## -బనిగండ్లపాడు రామాలయంలో బిగ్ స్క్రీన్ ఏర్పాటు







ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :- రామ జన్మ భూమి అయోధ్య నగరంలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా సోమవారం మండలం లోని అన్ని గ్రామాల్లో రామాలయాలు, ఆంజనేయస్వామి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండలంలోనిఅన్ని గ్రామాల్లోభక్తుల రామ కీర్తనలు,భజనలతో శ్రీరామ నమ స్మరణతో మారు మోగింది. బనిగండ్లపాడు గ్రామంలోని శ్రీ విజయ కోదండ రామస్వామి ఆలయంలో అయోధ్య బాల రాముని ప్రతిష్ట మహోత్సవాన్ని భక్తులు కనులారా వీక్షించేందుకు ప్రత్యక్ష ప్రసారాన్ని ఆలయ కమిటీ భారీ ఎల్ఈడి స్క్రీన్ ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాశావజ్జుల సత్యనారాయణ శాస్త్రి,వేదాంతం రాధాకృష్ణ , కాశావజ్జుల రాము, సమ్మక్క సారక్క ఆలయ పూజారి నాగిరెడ్డి స్వామి, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ చాలీసా పారాయణం, రామ నామస్మరణతో అన్ని దేవాలయాలు మారుమోగాయి, జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు ఉదయం నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం అనంతరం శ్రీ సీతారాముల వారి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించి భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థప్రసాదాలను, అన్నదానం నిర్వహించారు. ఇనగాలి, మీనవోలు, అభయాంజనేయ స్వామి ఆలయాలతో పాటు అయ్యవారిగూడెం సమ్మక్క సారక్క దేవాలయంలో శ్రీరామ భజనలతో నిర్వహించారు.ప్రతి ఇంటిలో అయోధ్య రామ పతాకాన్ని ఎగరవేసి శ్రీరామ భక్తిని చాటుకున్నారు. శ్రీ రామ భక్తులు జైశ్రీరామ్ నినాదాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు,అన్న ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు,భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణం

## - పరిశీలించిన డి ఈ వెంకటేశ్వర్లు



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను డి ఈ వెంకటేశ్వర్లు పరిశీలించారు. ఆరు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవననిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో నిర్వహించాలని కాంట్రాక్టర్ కి సూచించారు. భవన నిర్మాణ స్థాయిని బట్టి మూడు అంచెల నిర్మాణంపై ఆయా స్థాయి అధికారులు నిర్మాణపు పనులను చేపట్టే నాణ్యత ప్రమాణాలను పరిశీలిస్తారన్నారు. బేస్ మట్టం, స్లాబ్ లెవల్, ఫినిషింగ్ వర్కులు పరిశీలనలో ఉంటాయని పేర్కొన్నారు. బిల్డింగ్ నిర్మాణం పూర్తయిన తర్వాత రెండు సంవత్సరాల పాటు కాంట్రాక్టర్ పర్యవేక్షణలో ఉంటుందన్నారు. నిర్మాణపు పనుల్లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తమ శాఖ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి పర్యవేక్షణ ఉంటుందని ఆయన తెలిపారు.

# ప్రమాదాలు లేని ప్రయాణాలు కావాలి

## -ఆర్టీవో వెంకట పుల్లయ్య



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.... రోడ్డు నియమ నిబంధనలు పాటించడం ద్వారా సురక్షిత ప్రయాణం, ప్రమాదాలు లేని ప్రయాణం సాధ్యమని ఒక్క రోడ్డు ప్రమాదం లేని ప్రయాణం కావాలని ఆర్టీవో వెంకట పుల్లయ్య అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు సందర్భంగా రోడ్డు ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ వెంకట పుల్లయ్య ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీవో వెంకట పుల్లయ్య మాట్లాడుతూ రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నియమ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని రోడ్డు నిబంధనలను తెలుసుకొని ఉండాలని అన్నారు. 18 సంవత్సరాల పైబడిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ పొంది ఉండి వాహనాలు నడపాలని సూచించారు. లైసెన్సు లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని హెల్మెట్ ధరించడం వలన ప్రమాదం జరిగినప్పుడు తెలిపారు. 90 శాతం రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకపోవడం వలన మరణాలు సంభవిస్తున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపటం, నేరమని సేవించే వాహనం నడుపుట ద్వారా ప్రమాదం జరిగే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. భావి భారత పౌరులుగా విద్యార్థులు రోడ్డు నిబంధనలు, డ్రైవింగ్ పై అవగాహన చాలా ముఖ్యమని ఇప్పటి నుండే అవగాహన కలిగి ఉండాలని విద్యార్థినీ విద్యార్థులకు ఆర్టీవో వెంకట పుల్లయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వివిధ గ్రామాలలో రామమయం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండలం లోని వివిధ గ్రామా లలో రామమయం తో భక్తులు ఓలలాడారు. అయోధ్య లో రాముదు ప్రాణప్రతిష్ట కార్య్ కమం లో భాగంగా సోమ వారం మండలం లోని పలు గ్రామాలలో రామాలయాలు శ్రీరామ నామంతో మారుమో గాయి. పలు చోట్ల అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. బైక్ ర్యాలీలు జై శ్రీరామ్ నినాదాంతో పెద్ద ఎత్తున చేపట్టారు.నేలకొండపల్లి మండల కేంద్రంలో ఎస్ఈడీ స్క్రీన్ ను ఏర్పాటు చేసి అయోధ్య వేడుకను తిలకించారు. రాజేశ్వరపురం లో ముస్లిం అబ్బాస్ ఆలీ అనే భక్తుడు కుటుంబం తో సహా రామనామం ర్యాలీలో పాల్గొన్నారు.మండలం లోని మోటాపురం కు చెందిన రావెళ్ల కృష్ణారావు యోగం నిర్వహించారు.

# మిర్చి రైతు ఆత్మహత్యాయత్నం



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్... పెనుబల్లి మండలంలో రైతు ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. పెనుబల్లి మండలం కొత్త లంకపల్లి పంచాయతీ పరిధిలోని సుందరయ్య కాలనీకి చెందిన రాజినేని అప్పయ్య అనే రైతు పురుగుమందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడంతో స్థానికులు పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాలు ప్రకారం రాజినేని అప్పయ్య తన ఎకరం పోడు భూమిలో తన స్నేహితుడు రాయల కృష్ణారావు తో కలిసి మిర్చి పంటను సాగు చేశారు. ఈ క్రమంలో మిరప చేలో వారి ఇరువురి మధ్య వివాదం ఏర్పడి వాగ్వాదం చోటుచేసుకుందని అనంతరం మిరప చేలో నుండి ఇంటికి వచ్చి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని బాధితుడు భార్య, కుటుంబ సభ్యులు తెలియజేశారు.

# నడిమూరు ఆలయానికి పంచలోహ విగ్రహాలు వితరణ



సింగరేణి సూర్య మేజర్ న్యూస్ సింగరేణి(కారేపల్లి జనవరి 22)మండలం నడిమూరు లోని అంజనేయ స్వామి ఆలయానికి సీతారామాంజనేయ స్వాముల పంచలోహ విగ్రహాలను తాంద్ర కార్తీక్ నవీన దంపతులు సోమవారం వితరణ చేశారు. అయోధ్యలో రామమందిరం ప్రారంభం సందర్భంగా గ్రామంలోని ఆలయానికి రూ.35వేల విలువైన పంచలోహ విగ్రహాలను అందించినట్లు కార్తీక్ తెలిపారు. ఈసందర్భంగా గ్రామస్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ అర్చకులు ఉండం మోహన్ రావు-కృష్ణవేణి, ఉండం విశ్వనాథం- స్వరూప, ఉండం కోటేష్- కవిత, ఈసాల శ్రీను-శృతి, కుంజ నాగేశ్వరరావు-కౌసల్య, యదలపల్లి నరేష్ -కృష్ణవేణి, కుంజ అంజిత్-సంధ్య, ధమలపూడి అశోక్ - స్వరూప దంపతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# టీఎస్ యుటిఎఫ్ డైరీని ఆవిష్కరణ..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) టి ఎస్ యూటీఫ్ 2024 క్యాలండర్, డైరీ లను సోమ వారం స్థానిక తాహసిల్దార్ తఫ జుల్ హుస్సేన్ ,ఎస్సై జె.శంకర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఎస్ యుటిఎఫ్ నిబద్ధతగల సంఘమని,సమస్యలను పరిష్కరించే కొనుటకు ఐక్యంగా పోరాడతారని కొనియాడారు. అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారంలో చొరవ చూపి ప్రభుత్వ దృష్టికి తెచ్చి న్యాయమైన డిమాండ్ల పరిష్కరించాలని వారి కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్ మండల అధ్యక్షులు షేక్ లాల్ సయ్యద్ ,ప్రధాన కార్యదర్శి ప్రసాద్ ,ట్రెజరర్ ఏ నాగేశ్వరావు, కార్యదర్శి సిహెచ్ వీరస్వామి, పి.శాంతయ్య పాల్గొన్నారు.